ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 10TH MARCH 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 337 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 10 మార్చి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 337 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఇరాన్ కొత్త సుప్రీంగా మొజ్తబా

- ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా
- దేశవ్యాప్తంగా ప్రజలు సంబరాలు

లెబనాన్, మార్చి9 ఇజ్రాయెల్, అమెరికాతో యుద్ధం భీకరంగా సాగుతున్న వేళ ఇరాన్ తన కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకుంది. అమెరికా హెచ్చరికలను భేఖాతరు చేస్తూ ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నేతగా

➤ మిగతా 2వ పేజీలో..

## గల్ఫ్ నుంచి 67 వేల మంది వెనక్కి



### పార్లమెంటులో విదేశాంగ మంత్రి జైశంకర్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 9 : పశ్చిమాసియాలో పెరిగిపోతున్న ఉద్రిక్తతలపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. చర్చలు, దౌత్య సంప్రదింపుల తోనే సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చిది. పశ్చిమాసియాలోని వివిధ దేశాల్లో ఉన్న కోటి మంది భారతీయుల భద్రతకు తాము అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఫిబ్రవరి 28న ఇరాన్ సుప్రీం కమాండర్ ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. అనంతరం అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య కొనసాగుతున్న పోరులో ఇప్పటి వరకు ఇరాన్‌లో 1230 మందికి పైగా మరణించగా.. లెబనాన్‌లో 397 మంది, ఇజ్రాయెల్‌లో 11 మంది మృత్యువాత పడ్డారు. పశ్చిమాసియాలో పరస్పర దాడులతో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో సోమవారం పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం సుమోటోగా ఒక ప్రకటన చేసింది. విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్ష జరుపుతున్నారని వెల్లడించారు. జైశంకర్ ఈ ప్రకటన చేస్తున్న సమయంలో ఉభయ సభల్లో ప్రతిపక్ష సభ్యులు తీవ్ర గందరగోళం సృష్టించారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. లోక్‌సభలో కార్యకలాపాలకు అంతరాయం కలిగించడంతో సభ పదేపదే వాయిదా పడింది. పార్లమెంటు ఆవరణలో నిరసన ప్రదర్శన చేశారు. భారతదేశ ఇంధన భద్రతపై చర్చ జరగాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే డిమాండ్ చేశారు. తీవ్ర గందరగోళం నడుమే జైశంకర్ మాట్లాడారు. పశ్చిమాసియాలోని పలు దేశాధినేతలతో ప్రధాని మాట్లాడారని, అక్కడ ఉన్న భారతీయు క్షేమ సమాచారంపై ఆరా

➤ మిగతా 2వ పేజీలో..

# మూసీ అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

- చెరువుల పునరుద్ధరణ కొనసాగుతుంది
- నిర్వాసితులకు డబుల్ ఇళ్లు ఇస్తాం
- కూకట్‌పల్లి నల్ల చెరువును ప్రారంభం
- చెరువుకు హారతి ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మార్చి 9 (అక్షరం న్యూస్) మూసీ అభివృద్ధిని అడ్డుకోవ డమంటే..తెలంగాణ పురోగతిని అడ్డుకోవడమే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిర్వాసితుల్లో అర్హులైన పేదలు ఉంటే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తాం. పేదవాడి ఇల్లు కూల్చడం ప్రభుత్వ ఉద్దేశం కాదన్నారు. వరదల వల్ల ఇళ్లు మునిగిపోతే కుటుంబం మొత్తం నష్టపోతుంది. వరద ముప్పును తప్పించాలంటే చెరువులను పునరుద్ధరించాలి. మూసీని పునరుద్ధరించకుంటే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవని అన్నారు.. భాజపా ప్రభుత్వాలు గంగా, సబర్మతి, సరయూ నదుల అభివృద్ధిని చేపట్టలేదా? మూసీ అభివృద్ధిని మాత్రం ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. మూసీ పునరుద్ధరణను వ్యతిరేకించడమంటే రాష్ట్రానికి అన్యాయం చేయడమేనని, దీనివల్ల ఎవరికైనా నష్టం జరిగితే మంచి పరిహారం ఇచ్చి ఆదుకుంటాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. కూకట్‌పల్లి నల్ల చెరువు అభివృద్ధి చూస్తే ఆనందంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైడ్రా పునరుద్ధరించిన కూకట్‌పల్లి నల్ల చెరువును ప్రారంభించి ఆయన మాట్లాడారు. సీఎంగా

➤ మిగతా 2వ పేజీలో..

## కవితకు మళ్లీ నోటీసులు!

- లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం..
- కవిత సహా 23 మందికి నోటీసులు



న్యూఢిల్లీ,మార్చి 9 (అక్షరం న్యూస్) ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసు కుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల కవిత సహా 23 మంది నిందితులకు ఢిల్లీ హైకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు నిందితులకు ఊరట కలిగిస్తూ ఇటీవల ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు, ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా వాదనలు వినిపించారు. ఇటీవల ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసులో నిందితులుగా ఉన్న ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవితతో పాటు మొత్తం 23 మందిపై సీబీఐ అభియోగాలను డిశ్చార్జ్ చేస్తూ వారికి ఊరట కలిగించడం తెలిసిందే. అయితే ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో నిందితులకు అనుకూలంగా రౌస్ అవెన్యూ

➤ మిగతా 2వ పేజీలో..


## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘనంగా వీడ్కోలు



హైదరాబాద్,మార్చి9 (అక్షరం న్యూస్) మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీపై వెళు_న్న సందర్భంగా గవర్నర్ జిష్ణ దేవ్ వర్మ , కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఘనంగా వీడ్కోలు పలికింది. బేగంపేట ఎయిర్ పోర్ట్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాను అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారితో కరచాలనం చేసి ఆత్మీయంగా పలకరించారు.

# అమెరికా, ఇజ్రాయెల్‌తో మోదీ రాజీపడ్డారు..

- కుట్ర బయటపడుతుందనే వెనుకడుగు
- దేశ ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది
- సంక్షోభంతో చమురు ధరల పెరుగే అవకాశం
- కేంద్రంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- పశ్చిమాసియా సంక్షోభంపై చర్చకు డిమాండ్



న్యూఢిల్లీ,మార్చి 9 (అక్షరం న్యూస్) భారత ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. పశ్చిమాసియా సంక్షోభం గురించి పార్లమెంట్‌లో చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం ఇష్టపడటం లేదని ఆరోపించారు. పశ్చిమాసియా సంక్షోభం గురించి పార్లమెంట్‌లో చర్చ జరిగితే ప్రధాని మోదీ అమెరికా, ఇజ్రాయెల్‌కు ఎలా రాజీ పడ్డారో బయటపడుతుందని అన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితులు దేశ ప్రజలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. అలాగే అక్కడి సంక్షోభం చమురు ధరల పెరుగుదలకు దారితీయవచ్చని అభిప్రాయపడ్డారు. "పశ్చిమాసియా సంక్షోభం భారత ఆర్థిక వ్యవస్థకు పెద్ద నష్టాన్ని కలిగిస్తుంది. స్టాక్ మార్కెట్లలో ఏం జరుగుతుందో మీరు చూశారు. ప్రధాని మోదీ అమెరికా ట్రేడ్ డీల్‌పై సంతకం చేశారు. దీంతో దేశం దెబ్బ తినబోతోంది. అలాగే పశ్చిమాసియా సంక్షోభం గురించి చర్చించడంలో వారికి ఏ సమస్య ఉంది? ఆ తర్వాత మనం ఇతర అంశాలపై చర్చ జరపవచ్చు. పశ్చిమాసియా మన దేశానికి

➤ మిగతా 2వ పేజీలో..

## రైతుబంధు పథకం బంద్... రాహుల్ బంద్..

### సిఎం రేవంత్‌పై కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు



రాజన్నసిరిసిల్ల,మార్చి9(అక్షరం న్యూస్) రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని బంద్ చేసి.. కొత్తగా రాహుల్ బంధు పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ తీసుకు వచ్చారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఏడాదికి రూ. వెయ్యి కోట్లు పంపడమే రాహుల్ బంధు పథకమని ఆయన అభివర్ణించారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు కప్పం కట్టి తన పదవిని సీఎం రేవంత్ రెడ్డి కాపాడుకొంటున్నారని ఆరోపించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమేనా అని ప్రశ్నించారు. మూడో పంటకు రైతు బంధు వేయాలన్నారు. కానీ నేటికి మూడో నెల వచ్చిన రైతు బంధు వేయడం లేదని రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక కష్టాలు ఉన్న మాట నిజమైతే రూ.లక్షన్నర కోట్లతో మూసి సుందరీకరణ ఎవరు చేయమన్నారంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రైతు బంధు మీద దృష్టి పెట్టు.. అంతేకానీ రాహుల్

➤ మిగతా 2వ పేజీలో..

# మూసీ అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

➢ మొదటి పేజీ తరువాయి

మీ ముందుకు రావడం ఆనందంగా ఉంది. ఆనాడు ఎంపీగా కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఉన్నా నిధులు లేక చేయలేకపోయా. ఇప్పుడు అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తాను. చెరువుల పునరుద్ధరణ వల్ల పేదలకు నష్టం కలిగి ఉండవచ్చు. గతంలో తాను మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న సమయంలో నిధులు లేక ఈ నల్లచెరువును అభివృద్ధి చేయలేక పోయినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు. కూకట్‌పల్లిలో ప్రస్తుతం నల్లచెరువు అభివృద్ధిని చూసి స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌ను 100 శాతం అభివృద్ధి చేస్తానన్నారు. కూకట్‌పల్లిలో నల్లచెరువును హైడ్రా పునరుద్ధరించగా,సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నల్లచెరువుకు గంగా హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తామన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత అభివృద్ధి తో పాటు సంక్షేమంపై దృష్టి పెడతామని తెలిపారు. ఏ పేదవాడి ఇళ్లు కూలగొట్టే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. చెరువుల పునరుద్ధరణలో నిర్వాసితులకు న్యాయం చేస్తామని ప్రకటించారు. హైడ్రా తెచ్చినప్పుడు చాలా విమర్శలు వచ్చాయన్నారు. చెరువులు, కాల్వలు ఆక్రమించి ఇళ్లు నిర్మిస్తే అనేక ఇబ్బందులొస్తాయని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించాలంటూ ఈ సందర్భంగా చెరువులు, నాలాల ఆక్రమణదారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. నిర్వాసితులకు ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందన్నారు. అలాగే నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తామని ప్రకటించారు. చెరువులను అభివృద్ధి చేసుకోవాలని ప్రజలకు సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. కొందరికి కష్టం వచ్చినా.. బాధపడినా చెరువులను అభివృద్ధి చేస్తున్నామని కుండబద్దలు కొట్టారు. అభివృద్ధిని అడ్డుకోవద్దని కోరుతున్నానంటూ ప్రతిపక్షాలకు ఆయన సూచించారు. ఢిల్లీలో కాలుష్యంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. ఢిల్లీ లాంటి పరిస్థితులు మనం తెచ్చుకోకూడదంటూ హైదరాబాద్ నగర ప్రజలకు తెలంగాణ సీఎం హితవు పలికారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకోవాలంటూ నగర ప్రజలకు సీఎం రేవంత్ సూచించారు. హైడ్రా మొదలైనప్పుడు చాలా విమర్శలు, ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. కానీ అవన్నీ తాను మౌనంగా భరించానన్నారు. కానీ ఇప్పుడు ఈ డెవలప్‌మెంట్ చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తుంటే తనను తిట్టిన తిట్లు కూడా ఆశీర్వాదంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఇక్కడ అనధికారికంగా నివాసాలు నిర్మించుకున్న కొందరని ఇబ్బంది పెట్టి ఉంటామని.. వారందరికీ డబుల్ బెడ్ రూంలు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నానని ప్రకటించారు. చెరువులు కబ్జాకు గురైతే వరదలు వస్తే ఇంట్లోకి వచ్చి మన వస్తువులు మొత్తం మునిగిపోతాయని వివరించారు. చెరువులను ఆక్రమించిన వాళ్ళు సహకరించాలని కోరుతున్నానని తెలిపారు. ఇలాంటి ప్రదేశాల్లో మహిళలకు స్వయం సహాయక స్టాల్స్ ఏర్పాటు చేయమని చెప్పానని గుర్తు చేశారు. చిన్న పిల్లలకు ఆట స్థలం కోసం కూడా ఈ పార్క్‌లు పనికి వస్తాయన్నారు. ఇక్కడ ఇంతకు ముందు కోరినట్లు షటిల్ కోర్టు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. నాలాలకు రక్షణగా గోడలు కట్టాలన్నారు. ఢిల్లీలో పార్లమెంట్‌కు సెలవులు ప్రకటించే పరిస్థితి పొల్యూషన్ వల్ల వచ్చిందని గుర్తు చేశారు. ముందు చూపు లేక ఢిల్లీకి ఆ పరిస్థితి వచ్చిందన్నారు. బొంబాయిలో వర్షం కురిస్తే ఇంట్లోంచి బయటకి రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కి రావద్దంటే మూసి ప్రక్షాళన చేయాల్సిందేనని కుండబద్దలు కొట్టారు.మూసి ప్రక్షాళన వద్దంటే అది హైదరాబాద్ ఫ్యూచర్‌ను అడ్డుకున్నట్లేనని పేర్కొన్నారు. నిధులు ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని.. మంచి అధికారులను మీకు ఇచ్చానని తెలిపారు. పని చేయించుకోవడం మీ వంతు అంటూ ప్రజలకు సూచించారు. సరైన డాకుమెంట్స్ ఉంటే టీడీఆర్ ఇవ్వమని చెప్పానని గుర్తు చేశారు. ఇక్కడ అభివృద్ధిని ఎవరూ అడ్డుకోకండంటూ ప్రజలకు హితవు పలికారు. తాను కష్ట కాలంలో ఉన్నప్పుడు ఇక్కడ తనను ఎంపీగా గెలిపించారని చెప్పారు. తన తల తాకట్టు పెట్టయినా అప్పు తెచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. పార్టీలకు అతీతంగా ఇక్కడ అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. అందరు అభివృ కి సంపూర్ణంగా సహకరిస్తారని తాను భావిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

## రైతుబంధు పథకం బంద్... రాహుల్ బంద్..

➢ మొదటి పేజీ తరువాయి

బంధు మీద కాదంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వికలాంగుల ఇళ్లను సైతం నిర్దాక్షిణ్యంగా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత ఇల్లు, ఆయన సోదరుడి ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని.. వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై కేటీఆర్ వ్యంగ్య బాణాలు సంధించారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులు కావస్తున్నా అతీగతీ లేదని విమర్శించారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం, రైతులకు పంట బోనస్, మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

## కవితకు మళ్లీ నోటీసులు!

➢ మొదటి పేజీ తరువాయి

కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. కేసు విచారణలో భాగంగా నిందితులపై ఉన్న అభియోగాలను మరింత లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని, కింది కోర్టు నిర్ణయంపై స్టే ఇవ్వాలని సీబీఐ కోరింది. దీనిపై స్పందించిన ఢిల్లీ హైకోర్టు, నిందితులు విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ఇటీవల రౌస్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కాం కేసులో కీలక వ్యాఖ్యలు చేసింది. దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లలోని కొన్ని అంశాలపై స్పష్టత లేదని, సాక్ష్యాధారాల సేకరణలో జాప్యం జరుగుతోందని కోర్టు అభిప్రాయపడింది. కొందరు నిందితులు తమపై ఉన్న కేసులను కొట్టివేయాలని (డిశ్చార్జ్) కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై రౌస్ అవెన్యూ కోర్టు సానుకూలంగా స్పందించింది. కేవలం ఆరోపణలతో కేసు దర్యాప్తు జరిగిందని, తగినన్ని ప్రాథమిక ఆధారాలు లేకుండా నిందితులను ఎక్కువ కాలం జైల్లో ఉంచడం లేదా విచారణను సాగదీయడం సరికాదని కోర్టు పేర్కొంది. ఈ క్రమంలోనే 23 మంది నిందితులపై ఉన్న అభియోగాలను కోర్టు కొట్టివేస్తూ వారి లిక్కర్ పాలసీ కేసు నుంచి విముక్తి కల్పించింది. సీబీఐ ఇప్పుడు ఈ అంశాలన్నింటినీ ఢిల్లీ హైకోర్టులో సవాలు చేస్తోంది. ఆప్ ప్రభుత్వం హయాంలో జరిగిన లిక్కర్ పాలసీ స్కామ్‌లో భారీగా ముడుపులు చేతులు మారాయని, దీని వెనుక ఉన్న 'సౌత్ గ్రూప్', ఇతర రాజకీయ నేతల ప్రమేయాన్ని నిరూపించడానికి మరింత లోతుగా దర్యాప్తు జరగాలని సీబీఐ వాదిస్తోంది. ఈ కేసు తదుపరి విచారణ మార్చి 16కు ఢిల్లీ హైకోర్టు వాయిదా వేసింది.

## వెలుగుమట్ల బాధితులతో కవిత ధర్నా

- ఖమ్మం జడ్పీ కూడలిలో ఆందోళన
- ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
- కవితను అరెస్ట్ చేసిన పోలీసులు

ఖమ్మం,మార్చి9 ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని అంబేడ్కర్ భవనంలో వెలుగుమట్ల బాధితులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకూ బాధితులకు ప్రభుత్వం అండగా లేదని విమర్శించారు. ప్రభుత్వం తరఫున వారికి వైద్య సహాయం కూడా అందలేదన్నారు. అనంతరం ఖమ్మం జడ్పీ కూడలిలో కవిత ఆందోళనకు దిగారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు. బాధితులతో కలిసి జడ్పీ కూడలిలో రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని సర్ది చెప్పడంతో ఆమె నిరసనను విరమించుకున్నారు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలోని జడ్పీ సెంటర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెలుగుమట్ల భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి ఆందోళనకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దిగారు. ఈ క్రమంలో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కవితతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్, పలువురు ఆందోళనకారులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఖమ్మం నగరంలో వెలుగుమట్ల ప్రాంతానికి చెందిన భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి కవిత సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అక్కడికి చేరుకున్న అనంతరం కవిత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ ర్యాలీ అనంతరం నిర్వాసితులు ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనలో భాగంగా కొంతమంది నిర్వాసితులు రాస్తారోకో నిర్వహించి వాహనాలను అడ్డుకున్నారు. దీంతో జడ్పీ సెంటర్ పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్‌తో పాటు పలువురు నిర్వాసితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కవితను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆందోళనల నేపథ్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టారు.

## గల్ఫ్ నుంచి 67 వేల మంది వెనక్కి

తీశారని వెల్లడించారు. "పశ్చిమాసియాలో పరిణామాలు అందరికీ ఆందోళన కలిగిస్తున్నాయి. మన ఇంధన భద్రతకు ఈ ప్రాంతం ఎంతో కీలకం. అక్కడినుంచే మన అవసరాలకు కావాల్సిన చమురు, గ్యాస్ వస్తోంది. లక్షలాదిమంది భారతీయులు గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్నారు. వారి గురించే మా ఆందోళన. అక్కడ చిక్కుకొన్నవారిని తిరిగి తీసుకురావడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని జైశంకర్ తెలిపారు. పశ్చిమాసియా దేశాల్లోని పలు అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ప్రయాణికులు చిక్కుకుపోయారని, వారిని తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక విమానాలను నడుపుతోందన్నారు. యుద్ధం కొనసాగుతున్న ప్రాంతాల్లోని 67 వేల మంది భారతీయులను ఇప్పటికే స్వదేశానికి తీసుకొచ్చినట్లు వివరించారు.

### ఇరాన్ నౌకలకు ఆశ్రయం ఇచ్చాం

విశాఖలో జరిగిన అంతర్జాతీయ నౌకాదళ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నౌక ఐరిస్ లావన్‌కు తిరుగుప్రయాణంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో దాన్ని కొచ్చి ఓడరేవులో నిలిపేందుకు అంగీకరించాలని ఇరాన్ కోరగా..భారత ప్రభుత్వం అందుకు అనుమతి ఇచ్చింది. అలాగే మరో 3నౌకలను పోర్టుల్లో నిలిపేందుకు అనుమతి ఇవ్వాలని గత నెల 28న కోరగా.. మరుసటి రోజే అంగీకరించినట్లు జైశంకర్ తెలిపారు. గత వారం శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌక 'ఐరి?స-దేనా'ను అమెరికా ముంచేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జైశంకర్ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. 3 నౌకల్లోని ఇరాన్ సిబ్బంది భారత పోర్టుల్లో ఆశ్రయం పొందారని తెలిపారు. కాగా, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడం వల్ల ద్రవ్యోల్బణంపై ఇప్పటికిప్పుడు పెద్దగా ప్రభావం పడదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## అమెరికా, ఇజ్రాయెల్‌తో మోదీ రాజీపడ్డారు..

➢ మొదటి పేజీ తరువాయి

ముఖ్యం కాదా? ఇంధన ధరలు, ఆర్థిక విధ్వంసం మనకు ముఖ్యమైన చర్చనీయాంశాలు కావా? అవే మనకు ప్రజా సమస్యలు" అని రాహుల్ గాంధీ అన్నారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని తాము ముఖ్యమైనదిగా భావిస్తున్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకే ఆ అంశంపై చర్చను కోరుతున్నామని అన్నారు. "కానీ కేంద్ర సర్కార్ పశ్చిమాసియా సంక్షోభం గురించి చర్చ జరిపేందుకు ఇష్టపడడం లేదు. ఎందుకంటే ఆ అంశంపై చర్చ జరిపితే ఇతర విషయాలు బయటకు వస్తాయి. ప్రధాని మోదీ వైఖరి బయటపడుతుంది. మోదీ ఎలా రాజీ పడ్డారు? ఆయనను ఎలా బ్లాక్ మెయిల్ చేస్తున్నారు? వంటి విషయాలు తెలుస్తాయి. అందుకే పార్లమెంట్‌లో పశ్చిమాసియా సంక్షోభంపై చర్చకు కేంద్రం ఇష్టపడడం లేదు. చర్చకు డిమాండ్ చేస్తున్న సమయంలో ప్రధాని మోదీ పార్లమెంట్ నుంచి ఎలా పారిపోయారో మీరు చూశారు. ఒకవేళ పశ్చిమాసియా సంక్షోభంపై చర్చ జరిగితే ప్రధాని మోదీ పార్లమెంట్‌కు రాలేరు" అని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే వీబీ జీ రామ్ జీ అమలు నేపథ్యంలో కేంద్ర సర్కార్‌పై కాంగ్రెస్ మండిపడింది. ఈ పథకం వివరాలు ఇంకా రూపొందుతున్నాయని, ఇది మోదీ ప్రభుత్వ వేగవంతమైన విధానానికి సరైన ఉదాహరణ అని పేర్కొంది. 'మొదట ప్రకటించండి, తరువాత ఆలోచించండి' అనే విధానాన్ని కేంద్రం అనుసరిస్తోందని మండిపడింది. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. "2025 డిసెంబరులో కేవలం రెండు రోజుల్లోనే మోదీ ప్రభుత్వం లోక్‌సభ, రాజ్యసభలో ఎంజీనరేగా రద్దును బుల్డోజ్ చేసింది. రాష్ట్రాలతో ఎటువంటి సంప్రదింపులు జరపలేదు. సంబంధిత స్టాండింగ్ కమిటీ ద్వారా ఎటువంటి పరిశీలన జరగలేదు. 2026 ఏప్రిల్ 1నుంచి కొత్త చట్టం అమలు కానుంది. దీని అమలుకు ముందుగా జరగాల్సిన సంప్రదింపులు ఇప్పుడు జరుగుతున్నాయి. వివరాలు ఇంకా రూపొందుతున్నాయి" అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. కాగా, పశ్చిమాసియా ఘర్షణల వేళ రాజ్యసభలో సోమవారం కీలక ప్రకటన చేశారు కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్. పశ్చిమాసియాలోని పరిణామాలు అందరికీ ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. వాటిపై ఎప్పటికప్పుడు ప్రధాని మోదీ సమీక్ష జరుపుతున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితులకు చర్చలు, దౌత్యపరమైన చర్యలే పరిష్కారమని అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియా ప్రాంతాల్లో నివసిస్తున్న భారతీయుల సంక్షేమం, భద్రతపై తమ ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. భారత వినియోగదారులపై భారం పడకుండా, చమురు లభ్యత, ధరలను నియంత్రించేందుకు దౌత్య పరంగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. అలాగే పశ్చిమాసియాలో చిక్కుకున్న భారతీయులను వెనక్కి రప్పించేందుకు భారత్ అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని అన్నారు. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న సుమారు కోటి మంది భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టినట్టు వివరించారు. కాగా, పశ్చిమాసియా సంక్షోభం పార్లమెంట్ ఉభయ సభలను సోమవారం కుదిపేసింది. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు రాజ్యసభ, లోక్‌సభలో నిరసనలు చేపట్టాయి. దీంతో పార్లమెంట్ ఉభయ సభలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నాయని బీజేపీ ఎంపీలు ఆరోపించారు.

## గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధరలు

### కేంద్రంతో గిరిజన కార్పోరేషన్ ఒప్పందం

న్యూఢిల్లీ,మార్చి9: తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన రైతులు సేకరించిన మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ కి కనీస మద్దతు ధర అందించడానికి భారత ప్రభుత్వం, తెలంగాణ గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్-చైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ సబ్యసాచి ఘోష్, న్యూఢిల్లీలోని ట్రైఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రాజమురుగన్, ఎంఓయూపై సంతకం చేశారు. నిర్దేశిరచిన మార్గదర్శకాల ప్రకారం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర స్థాయిలో నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది, గిరిజన సంక్షేమ శాఖ కింద ఉన్న తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ రాష్ట్ర స్థాయిలో అమలు సంస్థగా పనిచేస్తుంది. అవగాహన ఒప్పందంపై సంతకం చేయడంతో, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఒక కార్యక్రమం నెరవేరింది. ప్రధానంగా చిన్న అటవీ ఉత్పత్తుల సేకరణపై ఆధారపడిన గిరిజన రైతులు కనీస మద్దతు ధర ఏర్పాటు ద్వారా గణనీయంగా ప్రయోజనం పొందుతారు. ఞాష్ట్రంలోని ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల అధికార పరిధిలో అవసరమైన గోడౌన్లు మరియు హాత్ బజార్‌ల నిర్మాణానికి మద్దతు ఇస్తుంది

## ఇరాన్ కొత్త సుప్రీంగా మొజ్తబా

- ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా
- దేశవ్యాప్తంగా ప్రజలు సంబరాలు

లెబనాన్, మార్చి9 ఇజ్రాయెల్, అమెరికాతో యుద్ధం భీకరంగా సాగుతున్న వేళ ఇరాన్ తన కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకుంది. అమెరికా హెచ్చరికలను భేఖాతరు చేస్తూ ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నేతగా ప్రకటించింది. మరోవైపు ఇరాన్‌తోపాటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై అమెరికా, ఇరాన్ దాడులు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్‌లోని చమురు నిల్వ కేంద్రాలపై దాడుల కారణంగా వెలువడుతున్న పొగలు పర్యావరణానికి పెను ముప్పు అనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ ఎంపిక కొలిక్కివచ్చింది. ఇరాన్‌లోని 88మంది మతగురువులతో కూడిన 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' కొత్త సుప్రీం లీడర్‌గా ఖమేనీ కుమారుడు మొజ్తబాను ఎన్నుకుంది. ఇస్లామిక్ రిపబ్లిక్‌లో అత్యంత రహస్య వ్యక్తిగా పేరొందిన మొజ్తబా ఖమేనీ, ఇరాన్ యుద్ధ వ్యూహంలో ఇప్పుడు కీలక పాత్ర పోషించనున్నారు. శక్తిమంతమైన రివల్యూషనరీ గార్డ్స్ ఆయన ఆదేశాల మేరకు పనిచేస్తాయి. మొజ్తబా ఇప్పటివరకు ఎన్నడూ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఏ ప్రభుత్వ పదవినీ చేపట్టలేదు. ఇరాన్? సుప్రీం లీడర్?గా మొజ్తబా ఖమేనీ ఎన్నిక కావడం పట్ల ఆ దేశ వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. అనేక మంది మద్దతుదారులు వీధుల్లోకి వచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. 1969లో మషాద్ నగరంలో జన్మించిన మొజ్తబా, చిన్నతనం నుంచే తన తండ్రి షా పాలనను చూస్తూ పెరిగారు. ఇరాన్-ఇరాక్ యుద్ధంలో రివల్యూషనరీ గార్డ్స్ తరపున పోరాడారు. 1989లో తన తండ్రి అయాతుల్లా ఖమేనీ సుప్రీం లీడర్ అయిన తర్వాత, మొజ్తబా క్రమంగా తన పట్టును పెంచుకున్నారు. 2008 నాటి వికీలీక్స్ పత్రాలు ఆయన్ను తెర వెనుక అసలు అధికారిగా అభివర్ణించాయి. 2005, 2009 ఎన్నికల్లో అహ్మదీ నెజాద్ గెలుపులో మొజ్తబా కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాన్ నాయకత్వంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఏం జరుగుతుందో చూద్దామని వ్యాఖ్యానించారు. అంతకుముందు ఇరాన్? కొత్త నాయకుడు ఎవరైనా తమ ఆమోదం ఉండాలని, లేకపోతే వారు ఎక్కువ కాలం కొనసాగలేరని ట్రంప్? హెచ్చరించారు. మొజ్తాబా నాయకత్వాన్ని తాను అంగీకరించబోనని ఇప్పటికే ట్రంప్ స్పష్టం చేశారు. అటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వీడియో సందేశం ద్వారా ఇరాన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇరాన్‌ను నిరంకుశత్వ పాలన నుంచి విముక్తి చేయడమే తమ లక్ష్యమన్న ఆయన, ఇరాన్ ప్రజలు తిరగబడితే ఇరు దేశాలు మళ్లీ మంచి మిత్రులుగా మారే రోజు ఎంతో దూరంలో లేదని పిలుపునిచ్చారు. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా ఎన్నికైన అయతొల్లా మొజ్తాబా ఖమేనికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అభినందనలు తెలిపారు. ఇరాన్‌కు మద్దతుగా ఉంటామని పుతిన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం పుతిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎన్నికైన మొజ్తాబాకు శుభాకాంక్షలు. ఈ క్లిష్ట సమయంలో ఇరాన్‌కు రష్యా అండగా నిలబడుతుంది. ఇరాన్‌లోని మా స్నేహితులకు, వారి సమగ్రతకు రష్యా మద్దతుగా ఉంటుంది. మొజ్తాబా తన తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఇరాన్ ప్రజల్ని ఏకతాటిపైకి తెస్తారని భావిస్తున్నాం. యుద్ధం కొనసాగుతున్న ఈ సమయంలో నాయకత్వం వహించడానికి మొజ్తాబాకు గొప్ప ధైర్యం, పట్టుదల కావాలని పుతిన్ తన సందేశంలో పేర్కొన్నారు. ఒకవైపు మొజ్తాబా ఎన్నికపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే, రష్యా మాత్రం మద్దతుగా నిలవడం విశేషం. ఈ యుద్ధ సమయంలో ఇరాన్‌కు రష్యా నైతిక మద్దతు ప్రకటించింది. ఇటీవలే ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్తో పుతిన్ ఫోన్లో మాట్లాడారు. దాడుల్లో మరణించిన ఖమేనీ, అతడి కుటుంబ సభ్యులు, ఇరాన్ ప్రజలు, సైనికులకు పుతిన్ సంతాపం తెలిపారు. దీనికి మసౌద్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను అక్కడి అసెంబ్లీ ఎన్నుకున్న సంగతి తెలిసిందే. 1969లో జన్మించిన మొజ్తాబా ఇరాన్‌లోనే మత గురువుల వద్ద విద్యనభ్యసించారు. తాజాగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మొజ్తాబా తండ్రి, ఇరాన్ సుప్రీం లీడర్ అయిన అయతొల్లా ఖమేని, తల్లి, అతడి భార్య కూడా మరణించారు. మొజ్తాబా ఎన్నికతో అతడి మద్దతుదారులు ఇరాన్‌లో సంబరాలు చేసుకుంటున్నారు. కాగా.. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంలో ఇరాన్‌కు రష్యా ఇంటెలిజెన్స్ సహకరిస్తోందనే ఆరోపణలున్నాయి. దీనిపై అమెరికా కూడా ఆరోపణలు చేసింది.

# సమన్వయంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం

- ఎల్‌బీఎస్‌ఎన్‌ఏఏ డైరెక్టర్ శ్రీరామ్ తరణికాంతి.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 9/ అక్షరం న్యూస్ – :
జిల్లాలో అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్‌బీఎస్‌ఎన్‌ఏఏ) డైరెక్టర్ శ్రీరామ్ తరణికాంతి, ఐఏఎస్ తెలిపారు. సోమవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనను ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మొక్కను అందజేసి ఆత్మీయంగా



స్వాగతం పలికారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ తరణికాంతి మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారుల నుండి సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా మొత్తం జనాభా, జననాల రేటు, ప్రజల సగటు జీవనకాలం, వ్యవసాయ భూముల విస్తీర్ణం, రహదారుల పొడవు, అటవీ ప్రాంతాల శాతం, సాగునీటి వనరులు, అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య, డీఆర్‌డీఏ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి సమాచారం సేకరించారు. ప్రతి ప్రభుత్వ అధికారి తన బాధ్యతల నిర్వహణలో నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని ఆయన సూచించారు. అధికారులు తమ శాఖల పనితీరుకు మాత్రమే పరిమితం కాకుండా ఇతర శాఖల కార్యక్రమాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి శాఖకు మరో శాఖతో అనుబంధం ఉండే పరిస్థితి ఉంటుందని, అన్ని శాఖల సమన్వయంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు .ఈ నేపథ్యంలో ప్రతి శాఖ అధికారి ఇతర శాఖలకు సంబంధించిన కనీసం ఐదు ముఖ్య అంశాలను నమోదు చేసుకోవాలని, అలాగే ఇతర శాఖల అభివృద్ధికి దోహదపడే రెండు సూచనలను కూడా నమోదు చేసి వాటి అమలుకు కృషి చేయాలని సూచించారు. ఈ విధంగా అధికారులు సమన్వయంతో పనిచేస్తే రాబోయే ఏడాది కాలంలో జిల్లా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.అధికారులు తమ



సేవలోకి రాకముందు సాధారణ పౌరులుగా ఎదుర్కొన్న సమస్యలను గుర్తుచేసుకుని, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపే విధంగా పనిచేయాలని సూచించారు. ప్రతి అధికారి తన విధి నిర్వహణలో 70 శాతం సమయాన్ని కార్యాలయ పనులకు కేటాయిస్తూ, మిగిలిన 30 శాతం సమయాన్ని అభివృద్ధి కార్యక్రమాలపై ఆలోచించేందుకు వినియోగించాలని తెలిపారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలని, తడి చెత్త -- పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి 20 కిలోమీటర్లకు ఒక ప్రజా మరుగుదొడ్డి ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అలాగే రవాణా శాఖ పరిధిలో వాహనాలకు తగిన పార్కింగ్ సదుపాయాలు ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన ఇంటిని ఎలా శుభ్రంగా, సక్రమంగా నిర్వహిస్తాడో అదే విధంగా ప్రభుత్వ భవనాల నిర్వహణపై కూడా శ్రద్ధ చూపాలని సూచించారు. దీంతో భవనాల మరమ్మతుల ఖర్చులు తగ్గడంతో పాటు వాటి ఆయుష్షు పెరుగుతుందని తెలిపారు. జిల్లా జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ జనగణన లెక్కల ప్రకారం విద్యార్థులు, చిన్నపిల్లలు,





కార్మికులు ఎంత శాతం ఉన్నారో పరిశీలించాలని, మిగిలిన వారు ఎక్కడ ఉన్నారు, వారు ఏం చేస్తున్నారు అన్న విషయాలను గుర్తించి వారిని అభివృద్ధి ప్రక్రియలో భాగస్వామ్యం చేసే చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న వ్యవసాయ భూములకు అనుగుణంగా చెరువులు, కాలువలు, ఫామ్ పాండ్‌లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట కొత్త నీటి వనరుల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి జిల్లా అధికారిని ఒక మండలానికి నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఆయా మండలాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో



సమర్థవంతంగా అమలయ్యేలా ఈ అధికారులు పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు వివరించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. పారిశుద్ధ్యం, గ్రామాభివృద్ధి, మౌలిక వసతులు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి పలు రంగాల్లో కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ శ్రీరామ్ తరణికాంతి, ఐఏఎస్ ను సన్మానించారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం/ ములకలపల్లి/ మార్చ్ 9/ అక్షరం న్యూస్ –:
జిల్లాలోని వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా కల్పించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ములకలపల్లి మండలంలో పర్యటించి



ములకలపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, మూకమామిడి లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన పరిస్థితులను పరిశీలించారు. అలాగే వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు,ఆహారపదార్థాల నాణ్యత,పాఠశాల ఆవరణలోని పరిశుభ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీశారు.అనంతరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్ పరీక్షలు పూర్తైన తర్వాత ఏ కోర్సులు చదవాలని భావిస్తున్నారు, భవిష్యత్తులో ఏ లక్ష్యాలు పెట్టుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని ఉన్నత విద్యలో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కేజీవీబీ పాఠశాలలో



పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీ--ఫైనల్ పరీక్షలను కూడా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్న తీరు గమనించి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పరీక్షలకు సమగ్రంగా సిద్ధం కావాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్లో స్నాక్స్ అందించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.విద్యార్థులకు పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి కూడా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉపయోగిస్తున్న పుస్తకాలను పరిశీలించి వారి రాత సామర్థ్యాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఆర్.ఓ నీటి శు ద్ధి కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి





నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని, వంట చేసే సమయంలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు



విద్యార్థులందరి బాధ్యత అని అన్నారు.వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమర్థంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి ఎంఈఓ సత్యనారాయణ,ఎంపీడీవో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ అశోక్, పాఠశాలల బోధన బోధనేతర సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాగిన మైకంలో యాక్సిడెంట్ చేసి ఇద్దరు మృతికి కారణమైన అంబులెన్స్ డ్రైవర్ కు10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 9/ అక్షరం న్యూస్ – :
త్రాగిన మైకంలో యాక్సిడెంట్ చేసి ఇద్దరు మృతికి కారణమైన అంబులెన్స్ డ్రైవర్ కు 10 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.... భద్రాచలం కు చెందిన తోట వెంకటరమణ(57) 2020- 01- 01 తేదీన పామేలేరు కు కుటుంబ సభ్యులతో విహార యాత్రకు వెళ్లి సాయంత్రం ఐదున్నరకు తిరిగి వస్తుండగా బూర్గంపాడు దాటిన తర్వాత పూల్లేరు వాగు వద్దకు వచ్చేసరికి తన చిన్న కూతురు తోట చంద్రకళ (28) నడుపుతున్న హోండా యాక్టివా ఏపీ 20- ఏఎన్ - 3337 తన పెద్ద కూతురు వడ్డే శ్రీ లాస్య (5)కు రోడ్డు పక్కన మోటార్ సైకిల్ ఆపి తన చిన్న కూతురు తన మనవరాలికి మఫ్లర్ కట్టు చున్నది. ఇంతలో ప్రభాస్ శంకర్ హాస్పిటల్ కి చెందిన అంబులెన్స్ టి ఎస్-28- టి -5195 డ్రైవరు భద్రాచలం కు చెందిన ఆకుల దుర్గాప్రసాద్(32) మరియు కొంతమంది వ్యక్తులు బాగా మద్యం సేవించి ప్రమాద కరంగా నడుపుతూ వస్తూ ప్రజలకు ప్రాణహాని కలిగే విధంగా నడుపుతూ రోడ్డు ప్రక్కన నిలిపి ఉన్న తన కూతురు తన మనవరాలు స్కూటీ తో కొంత దూరం పక్కనే ఉన్న చెట్టుకు ఢీ కొన్నాడు. వెంటనే పరిగెత్తు కేల్లి పరిశీలించగా గాయాలతో అక్కడికక్కడే తన చిన్న కూతురు, తన మనవరాలు మరణించారని, కొంతమంది స్థానికులు వారిని పట్టుకుని చూడగా డ్రైవరు మద్యం సేవించి , మద్యం మత్తులో ఉండి అంబులెన్స్ లో ఉన్న మరి కొంతమంది మమ్మల్ని చూసి పారిపోయారని అప్పటి బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో అప్పటి ఎస్సై బి. బాలకృష్ణకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి సర్కిల్ పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు పి.నవీన్ జి .సత్యనారాయణ లు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించారు .అంబులెన్స్ డ్రైవర్ ఆకుల దుర్గాప్రసాద్ (32) పై నేరం రుజువు కాగా పది సంవత్సరముల కఠిన కారాగార శిక్ష , రూ .1,000/- ల జర్మన్ విధిస్తూ తీర్పు చెప్పారు .. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీ.వీ.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ . వీర బాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్ ) బూర్గంపాడు పీసీ మహమ్మద్ అక్రమ్ లు సహకరించారు.

## ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఫైళ్ల తనిఖీ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 9/అక్షరంన్యూస్:
ప్రజాపాలనలో భాగంగా సో మవారంప్రభుత్వడిగ్రీకళాశాల ఎల్లారెడ్డిలో అకాడమిక్ ఫైళ్ళతోపాటు ఆఫీస్ ఫైళ్లతని ఖీ నిర్వహించారు 2025/26 సంవత్సర అ కాడమిక్ ఫైళ్లను డాక్టర్ విశంకరయ్య అసి స్టెంట్ ప్రొఫెసర్ తెలుగు విభాగం డాక్టర్ జి సిద్దు రాజుగణిత శాస్త్రవిభాగంలుతనిఖీ చే శారని ఆఫీస్ ఫైళ్లనుకళాశాలవైస్ ప్రిన్సిపల్ డాక్టర్ యంచంద్రకాంత్ అసిస్టెంట్ ప్రొఫెస ర్ హిస్టరీ విభాగంజే శివకుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కామర్స్ తనిఖీలునిర్వహించిన ట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ లక్ష్మీనా రాయణ తెలిపారుఈతనిఖీలో వీరితో పా టుకళాశాలఆఫీస్ సూపరింటెండెంట్ వసం తలక్ష్మి పాల్గొన్నట్లు తెలిపారు

## సిఐనుమర్యాదపూర్వకంగాకలిసిననూతన మున్సిపల్ కౌన్సిలర్లు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 9/అక్షరంన్యూస్:
నూతన మున్సిపల్ కౌన్సి లర్లుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి కౌన్సిలర్లు సోమవారం ఎల్లా రెడ్డి సిఐ రాజారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్చాన్నిఅందించిశాలువాతో సన్మానించా రు సిఐని కలిసిన వారిలో ప్రశాంత గౌడ్ ర ఫీక్ శంకర్ కౌన్సిలర్లు గఫార్ గాదె తిరుపతి చంద్రయ్య దశరథ్ తదితరులు ఉన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 9/ అక్షరం న్యూస్ – :

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన



ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు.**



1. అశ్వాపురం మండలం వేములూరు గ్రామానికి చెందిన కొమరం నాగమణి తనకు ఇంటి స్థలం ఉన్నప్పటికీ ఇల్లు లేదని, ఇటీవల జరిగిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తనకు ఇల్లు ఉన్నట్లు చూపించారని పేర్కొన్నారు. అందువల్ల తన పరిస్థితిని పరిగణలోకి తీసుకుని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు.

2. ఇల్లందు మండలం రొంపేడు గ్రామానికి చెందిన సుశీల తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనలో భాగంగా గృహజ్యోతి పథకం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి లబ్ధి అందలేదని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించగా "నాట్ అప్లైడ్"గా చూపుతున్నారని పేర్కొన్నారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం ఇల్లందు ఎంపీడీవోకు కలెక్టర్ ఎండార్స్ చేశారు.

3. బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన మాదాబత్తుల రమణ ఇంటర్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసి 77 శాతం అంగవైకల్యంతో బాధపడుతున్నానని, కుటుంబ పోషణ భారంగా మారిందని తెలిపారు. జీవనోపాధి కోసం దివ్యాంగుల స్కూటీ మంజూరు చేయాలని కోరగా, దరఖాస్తును పరిశీలించి తగు చర్యల



నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

4. పాల్వంచకు చెందిన కోలా శ్రీను తన కుమారుడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ 13--02--2026న అనారోగ్యంతో మరణించాడని తెలిపారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులుగా కుటుంబ పోషణ భారంగా మారిందని, తన కుమారుడికి సంబంధించిన బకాయి వేతనాలు తమకు అందించడంతో పాటు తమపై ఆధారపడిన



కుమార్తెకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిపై తగు చర్యల కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి కలెక్టర్ ఎండార్స్ చేశారు.

5. బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన బిటియా ఏసు తన తండ్రి అనారోగ్య కారణాలతో 2021లో మరణించారని, ఆ సమయంలో మరణ ధ్రువీకరణ పత్రం పొందలేకపోయామని తెలిపారు. ఇటీవల మరణ ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ సమస్య ఎదురవుతోందని పేర్కొన్నారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం భద్రాచలం సబ్ కలెక్టర్‌కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 9/అక్ష రంన్యూస్:

అగ్ని ప్రమాదాల భద్రతపై ఎల్లా రెడ్డిపట్టణకేంద్రంలోనిసోషల్ వెల్ఫేర్ పాఠ శాల/కళాశాలలోవిద్యార్థులకుసిబ్బందికి సోమవారం అవగాహన కార్యక్రమాన్ని ఏ ర్పాటు చేశారు కళాశాల ప్రిన్సిపల్ జి నాగే శ్వరరావు వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ ల సూచ నల మేరకు అగ్నిమాపక సిబ్బంది ప్రమాదా ల సమయంలోఎలా వ్యవహరించాలో వివ రించారు ప్రమాదాలు జరిగినప్పుడు హడా విడి పడకుండా నివారణకు తీసుకోవలసి న చర్యలను వివరించారు స్టాప్ అండర్ రూల్ పద్ధతిని వివరించారుఅగ్ని ప్రమాదం సంభవించినప్పుడు అందుబాటులో ఉన్న పరికరాలను ఎలావినియోగించాలో అలాగే అగ్నిని నియంత్రించడంతో పాటుతమకు తాము ఎలా కాపాడుకోవడంతో ఇతరుల ను ఎలా రక్షించాలో సూచించారు ఈ కార్య క్రమంలో జిల్లాఅగ్నిమాపక అధికారి సుధా కర్ టౌన్ ఫైర్ ఆఫీసర్ వినోద్ కుమార్ పాఠ శాల/ కళాశాలఅధ్యాపక బృందం అధ్యాప కేతర బృందం విద్యార్థులు తదితరులు పా ల్గొన్నారు

## మధ్యాహ్న భోజన కార్మికుల వినతిపత్రం అందజేత

- ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్రలైజ్ కిచెన్ ను విరమించుకోవాలి
- కార్మికులకు 10వేల వేతనం చెల్లించాలి
- జిల్లాలో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెం టనే చెల్లించాలి
- మండల అధ్యక్షురాలు: హేమలత




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 9/అక్షరంన్యూస్:

మధ్యాహ్న భోజన కార్మికు లు తమసమస్యలను వెంటనే పరిష్కరిం చాలనిసోమవారంతహసిల్దార్ ప్రేమ్ కుమా ర్ ను కలిసి వినతి పత్రాన్నిఅందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్రలైజ్డ్ కి చెన్ విధానాన్నివిరమించుకోవాలని డి మాండ్ చేశారుకార్మికులకురాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పదివేలవేతనాన్ని చె ల్లించాలని జిల్లాలో పెండింగ్ లోఉన్న బిల్లు లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశా రు బిల్లులు సకాలంలో అందక కార్మికులు అప్పులు చేస్తూపథకాన్నినిర్వహిస్తున్నా రా ష్ట్ర ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించ క పథకం నిర్వీర్యం అవ్వడానికి కార్మికులే కారణం అని దుష్ప్రచారం చేస్తుందని మం డిపడ్డారు దీనితో పాటు మధ్యాహ్న భోజన కార్మికులందరికీ భద్రత భీమా సౌకర్యాలు కల్పించి సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతో ప్రైవేట్ సంస్థలైన అక్షయపాత్ర మన్నా టస్ట్ కు అప్పగించే విధానాన్ని విరమించుకోవా లని కోరారు ఈ కార్యక్రమంలో సంగీత అం బవ్వ అంజవ్వబసవయ్య రమేష్ సాయి లు రాములు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయాలి

- ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్...



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/మార్చ్ 9/ అక్షరం న్యూస్ –:

కొత్తగూడెం ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షలెం రాజు ను కలిసి వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్. రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా లో ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ , డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయాలని కోరుతూనే గతంలో ఉద్యోగులకు 75 రోజుల వరకు మాత్రమే పంపిణీ చేయడం జరిగిందని ఈ సంవత్సరం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున 90 రోజుల వరకు ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయాలని మా యూనియన్ తరపున

కోరాం అని తెలియజేశారు. జనరల్ మేనేజర్ శాలెం రాజు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అని తెలియజేశారు . ఈకార్య క్రమంలో వి కే సి ఎం నాయకులు గోపు కుమార స్వామి, కాల్వల శ్రీనివాస్, కి. వెంకట స్వామీ, రాజేంద్ర ప్రసాద్, మల్లికార్జున, రహీం, వెంకట్ రాజు, గడ్డం ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

### గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ పార్థివ దేహానికి

# నివాళి అర్పించిన వరంగల్ డీసీసీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్

వరంగల్ జిల్లా/ వరంగల్/ మార్చ్ 9/ అక్షరం న్యూస్ – :

వరంగల్ జిల్లా గంగదేవిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి మరణించగా వారి పార్థివ దేహానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ అయూబ్



మహమ్మద్ పూలమాల వేసి నివాళి అర్పించారు. వారి మృతికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ రాజమౌళి గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం చేసిన కృషికి గుర్తింపుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎన్నో పురస్కారాలు అందుకున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి



నివాళులు అర్పించారు.

చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే ధై ం ్ య ం ప్ర సా ది ం చాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుల వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమాలోద్దీన్, కరాటే ప్రభాకర్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మాజీ సర్పంచ్ గారి అంతిమ యాత్రలో పాల్గొని



# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 9/అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మహిళా దినోత్స వాన్నిఘనంగానిర్వహించారు కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థు లకు ఉపన్యాసపాటలపోటీలతో పాటు చి త్రలేఖనం హెయిర్ స్టైల్ వ్యాసరచన పోటీ లు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ లక్ష్మీనారా యణ మహిళా సాధికారతపై వివరించారు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంచంద్రకాంత్ అంత ర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యత ను



వివరించారుడబ్ల్యూసి కోఆర్డినేటర్ డా క్టర్ ఎస్ గోదావరి మహిళల భద్రత గురించి 112 ఎమర్జెన్సీ నెంబర్ పై విద్యార్థులతో చ ర్చించారు ఐక్యూఎస్ సీ కోఆర్డినేటర్ బి శం కరయ్య కవిత రూపంలో మహిళల ( ఎ ా వ ు ు ఖ్యతనువివరించారు ఉమెన్స్ డేపోటీలలో భాగంగా విద్యార్థులు ఉపయోగంలో లేని వస్తువులను రీసైక్లింగ్ చేసి ఇంటి నుండి తె చ్చినవస్తువులనుచూసికళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు అనంతరం మహిళాసాధికారత విభాగం తరపున కళా



శాలలోమొక్కలను నాటారుఈకార్యక్రమం లో కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ శంకర య్య టిఎస్ కే సి కోఆర్డినేటర్ శివకుమార్ మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ గోదావరి మహిళా సాధికారిక విభాగం సభ్యులు ఎన్ నాగనిక సూపరిం టెండెంట్ వసంతలక్ష్మిరాణి సంగీత కీర్తి స్వ ప్న డాక్టర్ గంగారెడ్డి డాక్టర్ సిద్దురాజ్ కృష్ణ ప్రసాద్ సంతోష్ సురేష్ రెడ్డి మోయిన్ కిర ణ్ కుమార్ మహమూద్ కళాశాల విద్యా ర్థినులు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రపంచం నెత్తిన చమురు సంక్షోభం !



హైదరాబాద్, మార్చి 9( (అక్షరం న్యూస్)

చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్‌పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహవినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానా నికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్‌కు 10 డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది.చమురు ధరలు పెరగడంతో వాల్‌స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్‌కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా- ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది. ఇరాన్‌ను ధ్వంసం చేసే వరకు ట్రంప్ నిద్రపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే టర్కీ నుంచి దుబాయి వరకు అమెరికాకు చెందిన సైనిక స్థావరాలు, పోర్టులు, చమురు శుద్ధి కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా 27 ప్రాంతాలపై ఇరాను విరుచుకుపడింది. ఇవన్నీ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ల ద్వారానే జరిపినట్టు తెలిసింది. రవాణా మార్గాలపై ఈ దాడులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దుబాయి, సౌదీ అరేబియా కూడా తీవ్రమైన కష్టాల్లో కూరుకుపోయాయి. ఇరాన్ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలను దుబాయి, సౌదీ అరేబియా బలహీనమైన రక్షణ వ్యవస్థలు దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. పెద్ద కంపెనీలు కార్యకలాపాలు నిలిపివేశాయి. దుబాయిలోని 50 లక్షల మంది భారతీయులపైనా ప్రభావం పడుతున్నది. ప్రస్తుత యుద్ధం కారణంగా బ్రిటన్, ఫ్రాన్స్ కాలంలో రూపొందిం చిన పాత సరిహద్దులు కూడా మారిపోయే అవకాశం ఉన్నది. సంక్షోభంగా కారణంగా గల్ఫ్ రాజ్యాల్లో నిరుద్యోగం పెరిగితే ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుంది. అమెరికా సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని ఇరాక్‌లో డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల పట్ల టర్కీ సంతోషం గానే ఉన్నదని కొందరు భావిస్తున్నారు. యుద్ధ వాతావరణంలో యూరప్ మాటలకే పరిమితమైందని విమర్శలు ఎదుర్కొంటున్నది. భారత్ చౌకైన రష్యా చమురుపై ఆధారపడుతున్నది. చైనా తన వాణిజ్య మార్గాలను, నౌకాశ్రయాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. దాడుల కారణంగా ఇరాన్ ప్రజలు తమ అత్యున్నత నాయకుడిని కోల్పోయారు. ఇరాన్ సైనిక కేంద్రాలపై అమెరికా 1,700 దాడులు చేసింది. ఇరాన్ వ్యూహాత్మకంగా ప్రతిస్పందిస్తున్నది. పర్షియన్ నాగరికతకు చెందిన దీర్ఘ చరిత్ర కారణంగా ప్రజలు ఐక్యంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఆ దేశంలో పెద్దగా కల్లోలం కనిపించడంలేదు. రష్యా, చైనా మద్దతుతో యుద్ధం నిలువగలిగితే ప్రపంచానికి అది విజయం అవుతుంది.

## చమురు ధరలతో మార్కెట్ల కుదేలు


**రూపాయి విలువ పడడంతో దేశీయ మార్కెట్లపై ప్రభావం**




న్యూఢిల్లీ,మార్చి9 (అక్షరం న్యూస్)పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర వంద డాలర్లు దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు అయిన భారత్‌పై తీవ్ర ప్రభావం పడుతుందనే అంచనాలు మదుపర్లను కలవరపెడుతున్నాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒత్తిడిలో ఉండడం, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి భారీగా పతనమవడం దేశీయ సూచీలపై నెగిటివ్ ప్రభావం చూపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాల్లో కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (78,918)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 2000 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పతనమైంది. మరో ఆరు వందల పాయింట్లు కిందకు వెళ్లింది. చాలా రోజుల తర్వాత సెన్సెక్స్ 70,000 పాయింట్ల దిగువకు పడిపోయింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 2037 పాయింట్ల నష్టంతో 76,881 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా భారీగా నష్టపోయింది. 2.5 శాతానికి పైగా పడిపోయింది. ప్రస్తుతం 624 పాయింట్ల నష్టంతో 23,826 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో ఎమ్‌సీఎక్స్ ఇండియా, కోల్ ఇండియా మొదలైన షేర్లు మాత్రమే స్వల్ప లాభాల్లో ఉన్నాయి . ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, యూనో మిండా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్బీఐ, హిందుస్థాన్ పెట్రో మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1587 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 2280 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.32గా ఉంది.

## ఆర్థిక సంక్షభంతో తగ్గుతున్న పసిడిధరలు

**బంగారం, వెండిపై స్వల్పంగా తగ్గుదల**



న్యూఢిల్లీ,మార్చి9 (అక్షరం న్యూస్) గత కొద్ది రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం, వెండి ధరలు సోమవారం మరింత కిందకు వచ్చాయి. అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ బంగారం, వెండి ధరలు మాత్రం పడిపోతుండడం నిపుణులకు ఆశ్చర్యం కలిగిస్తోంది. సోమవారం వెండి కేజీకి రూ.5 వేల మేర తగ్గింది. మరోవైపు బంగారం ధర కూడా భారీగా తగ్గింది. సోమవారంఉదయం 10:30 గంటల సమయంలో హైదారాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,61,680కు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే దాదాపు రూ.1960 మేర తగ్గుదల నమోదు చేసింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,200 దగ్గర ఉంది. ముందటి రోజు ధరతో పోల్చుకుంటే రూ.1800 మేర తగ్గింది. మరోవైపు వెండి కూడా భారీ తగ్గుదల నమోదు చేసింది. బుధవారం కిలోకు రూ.5 వేల మేర తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.80 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.90 లక్షలుగా ఉంది. గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

# వెలుగులోకి సింథటిక్ డ్రగ్స్

**ఈగిల్ ఫోర్స్ దాడుల్లో వెలుగులోకి సంచలన విషయాలు**

హైదాబాద్,మార్చి9 తెలంగాణలో భారీ సింథటిక్ డ్రగ్స్ రాకెట్‌ను పోలీసులు వెలుగులోకి తెచ్చారు. షాద్‌నగర్‌లో రహస్యంగా మెఫెడ్రోన్ డ్రగ్ తయారీ చేస్తున్న గ్యాంగ్ కార్యకలాపాలను ఈగిల్ ఫోర్స్ దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసులో సంచలన విషయాలు బయటపడటంతో పోలీసు శాఖ అప్రమత్తమైంది. దర్యాప్తులో భాగంగా ఎస్సార్ ఇన్నోవేషన్స్ అనే సంస్థ ద్వారా డ్రగ్స్ తయారీలో ఉపయోగించే నిషేధిత రసాయనాలను సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు. ముఖ్యంగా మెఫెడ్రోన్ తయారీలో ఉపయోగించే 2 బ్రోమో-4 మెథైల్ ప్రోపియోఫీనోన్ అనే రసాయనంతో పాటు, క్లోఫెడ్రోన్ తయారీలో ఉపయోగించే 3 క్లోరో-1 ఫెనైల్-1 ప్రోపనోన్ అనే కెమికల్స్‌ను సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఈ వ్యవహారంలో ఎస్సార్ ఇన్నోవేషన్స్ డైరెక్టర్ షేక్ రఫీ కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఇండియా మార్ట్ ద్వారా రాజస్థాన్‌కు చెందిన నిందితులకు ఈ రసాయనాలను సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. రాజస్థాన్‌కు చెందిన గ్యాంగ్ మూడు విడతల్లో దాదాపు 300 కిలోల రసాయనాలను కొనుగోలు చేసినట్లు సమాచారం. నిందితులు తప్పుడు కంపెనీ పేర్లతో కెమికల్స్ కొనుగోలు చేసి షాద్‌నగర్‌లో అ÷-దదె గదిని తీసుకుని అక్కడే డ్రగ్స్ తయారీ చేస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తయారు చేసిన డ్రగ్స్‌ను తిరిగి రాజస్థాన్‌కు తరలించి విక్రయిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ గ్యాంగ్‌కు రాజస్థాన్‌కు చెందిన గిరీష్ థాపర్ అలియాస్ వీరేంద్ర స్వామి నాయకత్వం వహిస్తున్నాడు. నకిలీ పేర్లతో వ్యవహరిస్తూ డ్రగ్స్ తయారీకి అవసరమైన ముడి సరుకును సేకరించినట్లు పోలీసులు గుర్తించారు. గ్యాంగ్‌లో మనీష్ బిష్ణోయి, మనోజ్ మాథూర్, శిశుపాల్, సుమిత్, రాజు కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఈ కెమికల్స్ సరఫరాకు సంబంధించి లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఈగిల్ పోలీసుల సమాచారంతో రాజస్థాన్ పోలీసులు వీరేంద్ర స్వామి, మనీష్ బిష్ణోయిని అదుపులోకి తీసుకున్నారు. వారి విచారణలో షాద్‌నగర్‌లో నడుస్తున్న డ్రగ్ ల్యాబ్ విషయం బయటపడింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల కేసు నమోదు చేశారు. పోలీసులు మరికొంతమంది నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

## తిరుపతి జిల్లాలో విషాద ఘటన

**కరెంట్ తీగలకు రెండు ఏనుగులు బలి**



తిరుపతి,మార్చి9 జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఎర్రావారి పాలెం మండలంలోని నెరబైలు అడవికి సమీపంలో వేటగాళ్లు వేసిన కరెంట్ ఉచ్చులో చిక్కి రెండు ఏనుగులు మృతిచెందాయి. ఈ ఘటన సోమవారం ఉదయం వెలుగులోకి రావడంతో స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం, ఎర్రావారి పాలెం మండలం నెరబైలు అడవికి సమీపంలోని సాయిబులపల్లె ప్రాంతంలో వేటగాళ్లు అక్రమంగా కరెంట్ ఉచ్చులు వేశారు. అడవిలో నుంచి మేత కోసం పొలాల వైపు వచ్చిన రెండు గజరాజులు ఆ కరెంట్ ఉచ్చులో చిక్కి తీవ్ర షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలుస్తోంది. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వేటగాళ్లు ఉద్దేశపూర్వకంగా కరెంట్ ఉచ్చు పెట్టడం వల్లనే ఈ ఘటన జరిగి ఉండవచ్చని అటవీ శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఈ ఘటనకు కారణమైన వేటగాళ్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.

# ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం ప్రభావం

**కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత**

**బెంగళూరులో రెస్టారెంట్ల మూసివేత!**

**నేటినుండి మూసివేస్తున్నట్లు వెల్లడి**



న్యూఢిల్లీ,మార్చి 9 ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావం బెంగళూరులోని రెస్టారెంట్లపై తీవ్రంగా పడింది. పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతల కారణంగా ఎల్పీజీ సిలిండర్ల సరఫరా హఠాత్తుగా నిలిచిపోయిందని, దీంతో రేపటి నుంచి నగర వ్యాప్తంగా హోటళ్లను మూసివేస్తామని బెంగళూరు హోటల్స్ అసోసియేషన్ పేర్కొంది. తీవ్ర కమర్షియల్ గ్యాస్ కొరత కారణంగా రేపటి నుంచి రెస్టారెంట్లు, హోటళ్లను నిర్వహించలేమని ఆ ప్రకటనలో తెలిపింది. గ్యాస్ సరఫరా దాదాపు పూర్తిగా ఆగిపోయిందని, అందుకే తాము ఈ నిర్ణయం తీసుకుంటున్నామని వెల్లడించింది. యుద్ధం నేపథ్యంలో 70 రోజుల వరకు గ్యాస్ సరఫరాకు గ్యాస్ కంపెనీలు హామీ ఇచ్చాయని, కానీ అందుకు విరుద్ధంగా గ్యాస్ సరఫరా చేయడం లేదని ఆ ప్రకటనలో తెలిపింది. అందుకే ఈ నెల 10వ తేదీ నుంచి రెస్టారెంట్లు, హోటళ్లను మూసివేస్తున్నట్లు పేర్కొంది.

# కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకు పిలుపునిస్తాం

- గుర్తింపు సంఘం ఎఐటియుసి.
- స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో ఒప్పుకున్న డిమాండ్ లను అమలు చేయాలి.
- ఏ.సి.బి కేసు తో సంబంధం లేకుండా మెడికల్ బోర్డు ను వెంటనే నిర్వహించాలి.
- మారుపేర్ల సమస్య పరిష్కరించాలి.
- పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ యాజమాన్యమే చెల్లించాలి.
- జనరల్ సమ్మె లో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికుల నుంచి జీతం రికవరీ చేయొద్దు.
- కాంట్రాక్టు కార్మికుల కు కనీస వేతనాలు చెల్లించాలి.
- కొత్త గనులను సింగరేణి కి కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం పై ఆందోళనలు.
- శేషగిరిభవన్ లో జరిగిన ఏఐటియుసి మీడియా సమావేశంలో మిరియాల రంగయ్య వెల్లడి.




భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 9/ అక్షరం న్యూస్ – :

సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకు పిలుపునిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, పేర్కొన్నారు. సోమవారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో జరిగిన ఏఐటియుసి మీడియా సమావేశంలో వివరాలను వారు వెల్లడించారు. సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘం ఏఐటియుసి తో నవంబర్ 2024 , మార్చి 2025 లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో పలు డిమాండ్ లను అంగీకరించి అమలు చేయడం లేదని వారు ఆరోపించారు. ముఖ్యంగా స్వంత ఇంటి పథకాన్ని, పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ చెల్లింపు లపై సర్క్యులర్ లను జారీ చేయకుండా కార్మికుల ను మోసం చేస్తుందని వారు ఆరోపించారు. మెడికల్ బోర్డు ను ఏ.సి.బి విచారణ పేరుతో నిలిపి వేశారని వారు ఆరోపించారు. అనారోగ్యం వల్ల కార్మికులు చాలా మంది మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు మెడికల్ బోర్డు కు పిలువ కుండా కాలయాపన చేస్తూ కార్మికుల ను యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. మారుపేర్ల విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంటు లకు ఉద్యోగాలు ఇవ్వకుండా యాజమాన్యం సమస్య రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందని పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల వారికి ఉద్యోగాలు రావడం లేదని వారు ఆరోపించారు. జనరల్ సమ్మె లో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికుల నుంచి జీతం రికవరీ చేస్తామని యాజమాన్యం ఆదేశాలు జారీ చేసిందని, దానిని వెంటనే రద్దు చేసి రికవరీ చేయొద్దని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి కి కొత్త గనులు ఇవ్వకుండా తెలంగాణ లో ఉన్న సింగరేణి సంస్థ ను నిర్వీర్యం చేస్తుందని వారు ఆరోపించారు. వేలం తో సంబంధం లేకుండా తెలంగాణ లో ఉన్న కొత్త గనులు సింగరేణి కి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి లో మైనింగ్, క్లరికల్, ట్రేడ్స్ మెన్ ల సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, లేకుంటే సమ్మె కు పిలుపునిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్,కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి,బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు,సహాయ కార్యదర్శులు గట్టయ్య,రాము,వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్,ఎరగని కృష్ణయ్య,లక్ష్మీనారాయణ,సందబోయిన శ్రీనివాస్, హుమాయూన్, జాన్ నరసయ్య, మండల రాజేశ్వరరావు, బండారి మల్లయ్య, తిరుపతి, సోమయ్యా, రమేష్ తదితరులు పాల్గొన్నారు .




# నైపుణ్యంతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /మార్చి 9 / అక్షరం న్యూస్–

మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే పోటీ ప్రపంచంలో స్థిరపడగలరని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల ఐటిఐ ప్రాంగణంలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (టాటా)లో ఏర్పాటు చేసిన అత్యాధునిక ల్యాబ్‌ను నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మున్సిపల్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్యలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్, మందమర్రి, జన్నారం ప్రాంతాలలో ఇప్పటికే ఎటిసి కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు కేవలం సర్టిఫికెట్ల కోసం కాకుండా, 100 శాతం హాజరుతో వృత్తి నైపుణ్యం సాధించాలని, అప్పుడే దేశ విదేశాల్లో మెరుగైన అవకాశాలు లభిస్తాయని సూచించారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.. టాటా సంస్థ సహకారంతో ఈ కేంద్రాల్లో అత్యాధునిక య ౦ ౦ ( తా ా ల న ౦ సమకూర్చినట్లు తెలిపారు. నిరుద్యోగుల కోసం హాజీపూర్ మండలం రాపల్లిలో రూ. 6 కోట్ల వ్యయంతో ప్రత్యేక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అక్కడ 100 మందికి వసతితో కూడిన శిక్షణ ఇస్తామన్నారు. మంచిర్యాలకు ఐటి పార్క్ మంజూరైందని, దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఐటి నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు సాంకేతికత విస్తరించిందని, యువత ఈ మార్పులకు అనుగుణంగా తమను తాము నవీకరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 600 మంది విద్యార్థులకు, ముఖ్యంగా మహిళా అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.







# చలాన్ల ట్యాబ్‌ల్లో సొంత క్యూఆర్ కోడ్‌తో 2 కోట్ల స్కాన్ స్కామ్.. పట్టపగలే ట్రాఫిక్ పోలీసుల దోపిడీ

సామాజిక మాధ్యమాల్లో కొన్ని రీల్స్ వస్తుంటాయి.. ఓ దుకాణంలో సరుకులు కొనడానికి వెళ్లిన వ్యక్తి బిల్లు చెల్లించే సమయంలో అక్కడి క్యూఆర్‌కోడ్ స్కాన్‌కు బదులుగా దుకాణదారుడిని ఏమార్చి తన అకౌంట్‌కు చెందిన స్కానర్ కోడ్‌ను పెట్టి డబ్బు చెల్లిస్తాడు. దుకాణదారుడిని మోసం చేసినట్టు చూపించే ఈ రీల్స్ సరదాగానే ఉన్నా.. దీనినుంచే స్ఫూర్తి పొందారో ఏమో.. నగర ట్రాఫిక్ పోలీసులు ఏకంగా ఇదే విధానాన్ని ఫాలో అయిపోయి సర్కార్ ఖజానాకు రూ.2 కోట్ల దాకా గండి కొట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 9 (నమస్తే తెలంగాణ): ట్రాఫిక్ చలాన్లు వసూలు చేసేందుకు శాఖాపరమైన క్యూఆర్ కోడ్‌కు బదులుగా తమ సొంత బ్యాంకు ఖాతాల క్యూఆర్ కోడ్‌ను పెట్టిన ఉదంతం పోలీసు శాఖలో కలకలం రేపుతున్నది. చలాన్లు కట్టినప్పటికీ.. ఇంకా పెండింగ్ ఉన్నట్టుగానే వెబ్‌సైట్‌లో కనిపిస్తున్నది. దీనిపై వాహనదారులు ఫిర్యాదు చేయగా, 'ఇంకా అప్‌డేట్ కాలేదేమో' అని మొదట్లో అధికారులు భావించారు. కానీ చాలామంది నుంచి ఇవే తరహా ఫిర్యాదులు రావడంతో అనుమానం వచ్చి ఆరా తీశారు. తీగ లాగితే డొంకంతా కదిలింది. ఏకంగా రూ.2 కోట్ల దాకా ప్రభుత్వ సొమ్ము దారి మళ్లిందని తెలిసి అంతా అవాక్కయ్యారు. ఈ గుట్టు బయటపడితే ఖాకీల పరువు పోతుందనుకున్నారో ఏమో.. ఓ హోంగార్డుపై వేటువేసి స్కానర్ స్కామ్‌ను తొక్కి పెట్టారు. కానీ ఒక్క హోంగార్డు ఇంత భారీస్థాయిలో బహిరంగంగా ఇటువంటి కుంభకోణానికి పాల్పడే అవకాశం ఉంటుందా? అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. బయటపడిన కుంభకోణం ఒక్క జోన్‌కు సంబంధించింది మాత్రమే! మరి ఇతర జోన్లలో కూడా ఇదే పరంపర కొనసాగిందా? ఇంకా ఎన్ని కోట్ల రూపాయలు పక్కదారి పట్టించారు అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజా తెలుగు వార్తలు




సికింద్రాబాద్ జోన్‌లోనే ఈ స్కామ్

సికింద్రాబాద్ జోన్‌లో సినిమా థియేటర్లు ఎక్కువగా ఉండి.. ఇటీవల ఓ సినిమా స్టార్ వ్యవహారంలో రాష్ట్రవ్యాప్త దృష్టిని ఆకర్షించిన ఓ ప్రధాన పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ కుంభకోణం చోటుచేసుకున్నట్టు తెలిసింది. ఇక్కడి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది కక్కుర్తి కోట్ల రూపాయల కుంభకోణానికి దారితీసింది. వాహనదారుల నుంచి బలవంతంగా చలాన్లు వసూలు చేయవద్దని ఇటీవల హైకోర్టు ఆదేశించే నాటికే ఈ దందా జోరుగా సాగుతున్నట్టు వెల్లడైంది. సాధారణంగా రాంగ్‌సైడ్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వంటి నేరాలకు రూ.1000కి పైగా చలాన్లు పడుతుంటాయి. ఇవి కాకుండా రాంగ్ పార్కింగ్, నో పార్కింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి వాటికి కూడా రూ.135 నుంచి రూ.1000కి వరకు చలాన్లు వేస్తుంటారు. ఇలా రూ.5000 వరకు చలాన్లు పెండింగ్‌లో ఉన్న వాహనదారులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి కలెక్టర్ కుమార్ దీపక్




మంచిర్యాల జిల్లా /నస్పూర్ /మార్చి 9 /అక్షరం న్యూస్ –

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య (స్థానిక సంస్థలు), శ్రీనివాస్ రావు (రెవెన్యూ)లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇరవేని రాయమల్లు తన భూమికి పాత పట్టాదారు పాసుపుస్తకం ఉన్నప్పటికీ నూతన పట్టా పాసుపుస్తకం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన దుర్గం మల్లేష్ సమీకృత కూరగాయల మార్కెట్‌లో తనకు కేటాయించిన దుకాణాన్ని కొందరు ఆక్రమించుకున్నారని, న్యాయం చేయాలని కోరారు. కన్నేపల్లి మండల కేంద్రానికి చెందిన బోయ పోచం తన పూర్వీకుల భూమిని కొందరు ఆక్రమించుకున్నారని విచారణ చేసి పట్టాదారు. పాసుపుస్తకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆల్ ఇండియా ఎస్సీ/ఎస్టీ ఐక్యవేదిక ప్రతినిధి పెరుగు తిరుపతి లక్షెట్టిపేట మండలం ఉత్కూరు చౌరస్తాలో జరిగే వారసంతను వ్యవసాయ మార్కెట్ యార్డుకు మార్చాలని కోరారు. రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధి గుంట నాగరాజు డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం జరిమానా, 12 శాతం వడ్డీ మాఫీ చేసి ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. వేమనపల్లి మండలం జిల్లెడ గ్రామానికి చెందిన పొలంపల్లి మల్లయ్య, మధునయ్యలు వారసత్వంగా వచ్చిన ఆస్తి విషయంలో జరిగిన రిజిస్ట్రేషన్‌పై విచారణ జరిపి రద్దు చేయాలని కోరారు. బెల్లంపల్లి మండలం రంగపేట గ్రామానికి చెందిన దుర్గం సుమన్ తనతో పాటు మరికొంతమంది రైతులకు షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ద్వారా బోర్లు త్రవ్వించినప్పటికీ విద్యుత్ లైన్ మంజూరు కాలేదని, వెంటనే మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన––ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12న జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీల మేయర్లు, చైర్‌పర్సన్లు, డిప్యూటీ మేయర్లు, వైస్ చైర్‌పర్సన్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతి వివరాలను గ్రామాలు, డివిజన్లు/వార్డుల వారీగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. అలాగే సి.ఎం. కప్–– 2025లో భాగంగా రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని బ్యాడ్మింటన్ విభాగంలో ప్రతిభ కనబరిచిన జిల్లా క్రీడాకారులకు పతకాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్: రజిత వెంక టరామిరెడ్డి



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/మార్చ్ 9/అక్షరంన్యూస్:

ఇటీవల బదిలీల్లో భాగంగా పదోన్నతి పై ఎల్లారెడ్డి ఆర్డిఓ గావచ్చిన ఆర్ ప్రభాకర్ ను ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకే అందజేసిశుభాకాంక్షలు తెలిపా రు ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ డివి జన్ కేంద్రంలో అపరిష్కృతంగాఉన్న రెవి న్యూ సమస్యలను పరిష్కరించాలని కోరా రు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమి టీ చైర్మన్ వెంకట్ రామిరెడ్డి మాజీ జడ్పిటి సి సామెల్ తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీని వాస్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర య్య సాయిలు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీకి కప్పం కట్టేందుకు కొత్త పథకం తెచ్చిన రేవంత్ కేటీఆర్

రైతులకు అబద్ధాలు చెప్పి రేవంత్‌రెడ్డి సీఎం సీట్లో కూర్చున్నడు. ఆ కుర్చీలో ఐదేండ్లు ఉండాలంటే సామంతరాజు లెక్క ఢిల్లీకి కప్పం కడుతూ ఉండాలె. ఆ కప్పం కట్టేందుకు పేదల ఇండ్లు, భూములు అగ్గ్రాసు పెడుతున్నడు. పేదల ఇండ్లు కూలగొట్టి ఢిల్లీకి కప్పం కడుతున్నడు. అన్నదాతలకు నాలుగు విడతలుగా రైతుభరోసా ఎగ్గొట్టి, కాంగ్రెస్ నాయకత్వానికి ఏడాదికి వెయ్యికోట్లు పంపుతున్నడు.



**కేటీఆర్**

రాజన్న సిరిసిల్ల, మార్చి 9 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో రైతుబంధు లేదుగానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్తగా రాహుల్ బంధు పథకం తెచ్చిండని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవాచేశారు. రాహుల్ బంధు పథకం అంటే రాహుల్ గాంధీకి సంవత్సరానికి వెయ్యి కోట్లు ఇచ్చే పథకమని దెప్పిపొడిచారు. రైతుబంధు పథకాన్ని ఒకసారి కాదు, రెండు సార్లు కాదు, మూడుసార్లు ఎగ్గొట్టాడని మండిపడ్డారు. సీఎం సీటు కాపాడుకోవడానికి గాంధీ కుటుంబానికి రూ.వెయ్యి కోట్లు ఇస్తున్నాడని విమర్శించారు. రైతులకు అబద్ధాలు చెప్పి రేవంత్ రెడ్డి సీఎం సీట్లో కూర్చున్నాడని, ఆ కుర్చీలో ఐదేండ్లు ఉండాలంటే సామంతరాజు లెక్క ఢిల్లీకి కప్పం కడుతూ ఉండాలని, ఆ కప్పం కట్టేందుకు పేదల ఇండ్లు, భూములు అగ్గ్రాసు పెడుతున్నాడని, పేదల ఇండ్లు కూలగొట్టి కప్పం కడుతున్నాడని నిప్పులు చెరిగారు

# పెళ్లి రోజున అవయవదాన ప్రతిజ్ఞ..!

- **ఆదర్శంగా నిలిచిన యువ దంపతులు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సమీపంలోని ఖాజిపల్లి--ప్రగతినగర్‌కు చెందిన యువ దంపతులు కావలి ప్రియాంక--నరేష్ తమ వివాహ వార్షికోత్సవాన్ని సమాజహితంతో గుర్తుండిపోయేలా జరుపుకున్నారు. సోమవారం తమ పెళ్లిరోజు సందర్భంగా మరణానంతరం నేత్రదానం, అవయవదానం చేయాలని ప్రతిజ్ఞ చేసి ఆదర్శంగా నిలిచారు. ఫోటో స్టూడియో నిర్వాహకులుగా ఉన్న ఈ దంపతులు అవయవదానం కోసం అంగీకార పత్రాలపై సంతకం చేశారు. దంపతుల నుంచి ఆ పత్రాలను లయన్స్ క్లబ్ 320జి రీజన్--×ు, జోన్--×× ఐ విజన్ కోఆర్డినేటర్ లయన్ కోదాటి ప్రవీణ్, లయన్స్ క్లబ్ ఆఫ్ జ్యోతినగర్ ప్రగతి సెక్రటరీ లయన్ దొండపాటి మహేందర్ రెడ్డి స్వీకరించి, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి, ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత కె.ఎస్. వాసుకు అందజేశారు. ప్రేమ వివాహం చేసుకుని ఆదర్శవంతంగా జీవిస్తున్న ఈ జంట తమ వివాహ వార్షికోత్సవం రోజున సమాజానికి మేలు చేసే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లయన్ కోదాటి ప్రవీణ్, లయన్ దొండపాటి మహేందర్ రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి అభినందించారు. అలాగే వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 320జి రీజన్--×ు, జోన్--×× జోన్ చైర్‌పర్సన్ లయన్ నార్ల ప్రసాద్, ఫౌండేషన్ బాధ్యులు టి. శ్రవణ్ కుమార్, లింగమూర్తి, చంద్రమౌళి, వాసు తదితరులు దంపతులను అభినందించారు.



## మద్దిరాల గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం





జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం అంతర్గం మండలం మద్దిరాల గ్రామంలో నిర్వహించిన “99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో సమావేశమైన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంతర్గం మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ), సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్వయంగా పరిశుభ్రత కార్యక్రమాలు పాల్గొన్నారు. చెత్త పిచ్చి తుమ్మలు తొలగించారు.



## రామగుండంలో స్వల్పకాలిక శిక్షణా కోర్సుల ప్రారంభం

- **యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలి: ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో స్వల్పకాలిక శిక్షణా కోర్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై కోర్సులను ప్రారంభించారు. కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ యువత భవిష్యత్తు బలపడాలంటే నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉపాధి అవకాశాలను పొందాలంటే విద్యతో పాటు ప్రత్యేక నైపుణ్యాలు కూడా అవసరమని చెప్పారు. స్వల్పకాలిక శిక్షణా కోర్సులు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న ఈ శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును స్వయంగా నిర్మించుకోవాలని ఆయన సూచించారు. విద్య ద్వారానే యువత తమ లక్ష్యాలను సాధించడమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా తోడ్పడగలరని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, పారిశ్రామిక శిక్షణా సంస్థ అధికారులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## 100% ఆస్తి పన్ను వసూలుకు సిద్ధంగా ఉండండి

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

మరో కొద్ది రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగిసి పోనున్నందున 100 శాతం పన్ను వసూలు చేయడంపై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశించిన స్థాయిలో పన్ను వసూళ్ళు లేక పోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అదనపు సమయం పని చేసి పన్ను వసూళ్ల శాతం పెరిగేలా చూడాలని అన్నారు. బకాయదారులకు రెడ్ నోటీసులు జారీ చేసి చట్ట పరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి బిల్లులు కూడా పెద్ద మొత్తంలో పేరుకుపోయినందున ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ వెంకటేశ్వర్లు, సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, ఆర్ ఓ. ఆంజనేయులు, ఆర్ ఐ ఖాజా, సీనియర్ అసిస్టెంట్ సాగర్, వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్ లు పాల్గొన్నారు.





## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 09 అక్షరం న్యూస్;

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణులి తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీ కు చెందిన గంగాదేవి శ్రీనివాస్ దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భోజన్న పేట గ్రామానికి చెందిన ఆవుల వసంత తమ గ్రామంలో ఇంటి నిర్మాణం చేసుకుంటున్న సమయంలో నిర్మాణ పనులను కొందరు అనుమతి లేదంటూ అడ్డుకుంటున్నారని, ఇంటర్ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సంపూర్ణ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని, బేస్మెంట్ వరకు నిర్మాణం చేసినప్పటికీ మొదటి విడత బిల్లు డబ్బులు రాలేదని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి 13 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష -- రూ.13,000 జరిమానా, బాధితురాలి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పోలీస్ స్టేషన్: గోదావరిఖని 1 టౌన్

నిందితుని వివరాలు:

1. మంథని కిరణ్ ఏ నికిల్, తండ్రి: స్వామి, వయస్సు: 24 సంవత్సరాలు, వృత్తి: డ్రైవర్, కులం: మాదిగ, నివాసం: ఖమ్మంపల్లి గ్రామం, మంథని ముత్తారం మండలం.

కేసు వివరాలు:

గోదావరిఖనికి చెందిన ఫిర్యాదుదారుడు 2018 సంవత్సరంలో తన అన్న కూతురు అయిన బాధితురాలిని మంథని కిరణ్ ఏ నికిల్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో వెంటపడి, ప్రేమించమని, పెళ్లి చేసుకోవాలని బెదిరిస్తూ వేధించాడని ఫిర్యాదు చేశారు. నిందితుని నిరంతర వేధింపుల కారణంగా బాధితురాలు మానసిక వేదనకు గురై ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందడంతో, అప్పటి ఎస్‌హెచ్‌ఓ ఎం. వెంకటేశ్వర్లు, ఎస్ఐ గారు కేసు నమోదు చేశారు. అనంతరం కేసును దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. తదుపరి పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం సీఐ పి. రమేష్ గారు కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ పెద్దపల్లి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో కొనసాగగా, న్యాయమూర్తి కె. స్వప్న రాణి ఇరుపక్షాల వాదనలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన అనంతరం నిందితుడు నేరం చేసినట్లు నిర్ధారణ కావడంతో అతనికి 13 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.13,000 జరిమానా విధించారు. అలాగే బాధితురాలి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. నిందితుడికి శిక్ష పడేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ డొంకేన రవీందర్ గారు సాక్షులను సమర్థంగా ప్రవేశపెట్టి తన వాదనలు బలంగా వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ కేసులో సాక్షులను సమర్థంగా ప్రవేశపెట్టడంలో పెద్దపల్లి డీసీపీ బి. రాం రెడ్డి గారు, ఏసీపీ గోదావరిఖని ఎం.రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏ. ఇంద్రసేన రెడ్డి గారు, కోర్టు కానిస్టేబుల్ అరుగొండ సతీష్ కుమార్ (పీసీ-754), కోర్టు మానిటరింగ్ సిస్టమ్ హెడ్ కానిస్టేబుల్ పి. కోటేశ్వరరావు (హెచ్‌సీ-2465) సహకరించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించారు.

## పకృతిని కాపాడుకుందాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం



కాల్వ శ్రీరాంపూర్ / మార్చి 9 / అక్షరం న్యూస్:

అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతూ నశిస్తున్న పాండవుల గుట్టను కాపాడాలని కోరుతూ పలువురు నాయకులు సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కు మరియు జిల్లా మైన్స్ ఏడికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు మండలంలోని పాండవుల గుట్టను పెద్దరాత్ పల్లి శివారులో ఉన్న గుట్టలను కాపాడండి ప్రకృతిని పర్యావరణాన్ని రక్షించండి పాండవుల గుట్టను లో ఉన్నటువంటి గుట్టలను కాపాడాలని రాత్రి పగలు తేడా లేకుండా ట్రాక్టర్లు మరియు లారీలతో టిప్పర్లతో మొరాన్ని జార కొడుతున్నారని , మట్టిని వెంచర్ల కోసం ఉపయోగిస్తున్నారనిమట్టి తరలిస్తున్నారని దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే రాయల్టీ నష్టపోతున్నారని ప్రకృతి దెబ్బతింటుందని పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

### గేట్ పాస్ జారీలో పోలీసుల అనుమతి వద్దని

# ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ ధర్నా

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం సాయంత్రం ఏడిఎం బిల్డింగ్ ఎదుట ధర్నా నిర్వహించారు. కాంట్రాక్ట్ కార్మికులకు గేట్ పాస్ జారీ విషయంలో పోలీసుల అనుమతి తప్పనిసరి చేయడం వంటి కొత్త నిబంధనలను వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా





వారు డిమాండ్ చేశారు.కార్మిక నాయకులు మాట్లాడుతూ, ఎన్టీపీసీ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల్లో చాలామంది 30--35 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ గేట్ పాస్ జారీ విషయంలో పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలని విధించిన నిబంధనలు కార్మికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిబంధనలను వెంటనే ఉపసంహరించుకుని కార్మికులకు గేట్ పాస్ జారీ ప్రక్రియను సులభతరం చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో జేఏసీ నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్టిపిసి లేబర్ గేట్ నుంచి జీఎం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు చిలుక శంకర్ భూమల్ల చందర్ లక్ష్మారెడ్డి ఆర్ లక్ష్మణ్ భూషణం రాజమల్లయ్య రామాచారి పురుషోత్తం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### చెత్త రహిత రామగుండం గా తీర్చిదిద్దడానికి

# ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి..

- **ఎమ్మెల్యే మక్కాన్సింగ్**

జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

చెత్త రహిత రామగుండశీ గా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్. రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణలో 5 కె రన్ ను మేయర్ మహంకాళి స్వామి తో కలిసి పచ్చ జెండా ఊపి ఆయన ప్రారంభించారు. నగర పాలక సంస్థ కార్యాలయం నుండి గోదావరిఖని చౌరస్తా వరకు రన్ నిర్వహించారు. చౌరస్తాలో మానవ






హారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు , సంక్షేమ కార్యక్రమాలు



చేపడుతూ రాజకీయాలకు అతీతతంగా అద్భుతమైన పరిపాలన అందిస్తున్నదని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్రదాన ఉద్దేశ్యం ఈ నగరాన్ని పరిశుభ్రమైన సుందరమైన నగరంగా తీర్చిదిద్దుకోవడమని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పచ్చదనం , ల్యాండ్ స్కేప్ లతో అందంగా రూపొందించుకోవాలని అన్నారు. మహిళా సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం చిత్త శుద్దితో అమలు చేస్తుందని అన్నారు. స్వంత వ్యాపారం పెట్టుకునే స్వశక్తి సంఘాలకు కోట్లాది రూపాయల సబ్సిడీ రుణం ఇస్తూ ప్రోత్సాహిస్తుందని అన్నారు. అలాగే ప్రభుత్వ రంగంలో లక్ష ఉద్యోగాలు , ప్రైవేటు రంగం లో రెండు లక్షల ప్రైవేటు ఉద్యోగాలు తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. రామగుండం నగర పునర్నిర్మాణం జరుగుతున్నదని ఇందులో భాగంగా రోడ్ల వెడల్పుతో పాటు వాణిజ్య భవనాల నిర్మాణం చురుగ్గా సాగుతుందని అన్నారు. రాబోయే రెండేళ్ల కాలంలో కనీ వినీ ఎరుగని విధంగా అన్ని రంగాల్లో రామగుండం అభివృద్ధి చెంది ఇతర ప్రాంతాల వారు ఆకర్షితులయ్యే విధంగా రూపు దిద్దుకుంటుందని అన్నారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం తప్పనిసరిగా అందిస్తామని హాజరై న వారితో మేయర్ మహంకాళి స్వామి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాలక వర్గం సానిటేషన్ కు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చిందని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పరిచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలు కూడా సహకరించి చెత్త బయట పడ వేయకుండా నగర పాలక సంస్థ స్వచ్ఛ వాహనాలకే అందివ్వాలని అన్నారు.. చెత్త బయట పడవేసి ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించేవారికి జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో సుమారు 800 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో రామగుండం నగర రూపు రేఖలు త్వరలో మారనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , పలువురు కార్పొరేటర్ లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర , ఇ ఇ. పి వి రామన్ , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సి డి పి ఓ అలేఖ్య పటేల్ , వన్ టౌన్ సి ఐ ఇంద్ర సేనా రెడ్డి , మెప్మా సిబ్బంది , తో పాటు ఎన్ సి సి , ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు , కమాశీడెంట్లు తిరుపతి , కేడమ్ శ్రీనివాస్ , నగర పాలక సంస్థ సంస్థ ఉద్యోగులు, వాకర్స్ అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు .శాసన సభ్యులు ఎం . ఎస్. రాజ్ ఠాకూర్ , మేయర్ మహంకాళి స్వామి ఆద్యంతం పరుగెడుతూ అందరినీ ఉత్సాహ పరిచారు.





## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన కేంద్రం లోని మోడీ ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో అంతర్ గాం సెంటర్ లో ప్లే కార్డ్స్ తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రామాచారి, అంతర్గం మండల కార్యదర్శి ఆడారి నర్సింగ రావ్ మాట్లాడుతు, అంతర్జాతీయ మహిళ దినోత్సవం రోజుననే గృహ వినియోగ దారులకు రూ 60/ వ్యాపార వినియోగానికి, రూ 115/ పెంచి మహిళల నెత్తిన గ్యాస్ బండ తో బాధి బహుమతి ఇచ్చిందని అన్నారు.రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలు ఒకవైపు, మరోవైపు,ఇరాన్, అమెరికా, యుద్ధం పేరుతో గ్యాస్ ధరలు పెంచి ప్రజల పై భారాలు మోపడం దారుణం అని అన్నారు. పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో ఎం. రామాచారి, ఆడారి నర్సింగ రావ్, దొంతుల పోశం, తమ్మన వేన శంకర్, మర్త పోశం, కండ్ల శంకర్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఘన సన్మానం

- **హెచ్ఆర్సీఐ ఆధ్వర్యంలో వేడుకలు**



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం అక్బర్ నగర్‌లోని హెచ్ఆర్సీఐ (హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా) కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొండల రాజేందర్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్సీఐ జిల్లా కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, పోలీస్ సిబ్బంది, గ్రూప్ లీడర్లు, వివిధ సంఘాల మహిళా ప్రతినిధులు, కుందనపల్లి ఉపసర్పంచ్ మేకల విద్య అశోక్ తదితర మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొండల రాజేందర్ కుమార్ మాట్లాడుతూ మహిళలు కుటుంబాన్ని నిలబెట్టే శక్తి అని అన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళల అభివృద్ధి కూడా అంతే ముఖ్యమని తెలిపారు. భారతదేశంలో అనేక గొప్ప మహిళలు తమ ప్రతిభతో దేశానికి గౌరవం తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ, ద్రౌపది ముర్ము, రాణి లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు, కల్పనా చావ్లా, పీవీ సింధు, మేరీ కోమ్, మదర్ తెరిసా వంటి మహనీయులు తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు.మహిళలు విద్య, విజ్ఞానం, క్రీడలు, రాజకీయాలు, అంతరిక్షం వంటి అనేక రంగాల్లో విశేష విజయాలు సాధిస్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇంకా వివక్ష, అసమానతలు ఎదుర్కొంటున్నారని అన్నారు. మహిళలకు సమాన హక్కులు, గౌరవం, అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. "మహిళ బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది; కుటుంబం బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది" అనే సందేశాన్ని అందరికీ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కొండల రాజేందర్ కుమార్, భోగి లింగమూర్తి, చంద చంద్రకాంత్, జె. శాంత, లక్ష్మి, సరిత, డిష్ రాజమల్లు, షఫీద్దీన్, సలీం, మేకల విద్య అశోక్, ఐలమ్మ, పద్మ పాల్గొన్నారు.



## గ్రానైట్, క్వారీ పనులు కొనసాగేందుకు అధికారులు సహకరించాలి

- **యజమాని కలెక్టర్ కు వినతి**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మార్చి 09:
ప్రభుత్వ నిబంధనల మేరకు కోమల్ల ఈరన్న గుట్టపై గ్రానైట్ క్వారీ నిర్వహణకు అన్ని అనుమతులు ఉన్న కొందరు వ్యక్తులు పనులను అడ్డుకుంటున్నారని, గ్రానైట్ క్వారీ పనులు సవ్యంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు సహకరించేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రానైట్ క్వారీ యాజమాని బొల్లపల్లి కృష్ణ సోమవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని కోమల్ల గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 48 లో గల ప్రభుత్వ భూమిలో ఉన్న ఈరన్న గుట్ట ప్రదేశంలో గ్రానైట్ క్వారీ నిర్వహణ కోసం 2013లో వరంగల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ కు దరఖాస్తు చేసుకోగా, 26 ఫిబ్రవరి 2014న కోమల్లలో గ్రామ సభ నిర్వహించి ఎన్వోసీ జారీ చేసింది. 16 మే 2015న డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ వారు సర్వే నెంబర్ 48లోని పది ఎకరాల భూమిలో 20 సం వత్సరాల పాటు గ్రానైట్ క్వారీ నిర్వహించుటకు ఫైనల్ గ్రాంట్ అర్డర్ జారీ చేసిందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటీ వరకు ఎలాంటీ గ్రానైట్ క్వారీలో బ్లాకులు తీసే పనులను ప్రారంభించకున్న, ప్రభుత్వానికి సుమారు రూ.60 లక్షల రాయల్టీని ప్రభుత్వానికి అధికారికంగా చెల్లించానని వినతి పత్రంలో వివరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 2023 నుండి 2043 వరకు గ్రానైట్ క్వారీ నిర్వహణకు అన్ని అనుమతులు ఉన్నప్పటికీ కొందరు వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తూ పనులను అడ కుంటున్నారని, అడ్డుకుంటున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని, గ్రానైట్ క్వారీ పనులు సవ్యంగా కొనసాగేందుకు సం బందిత అధికారులు సహకరించేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## మహిళలు, విద్యార్థుల్లో సైబర్ భద్రతపై చైతన్యం...సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- **అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు**



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి షికా గోయల్ ఆదేశాల మేరకు, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ డి. వెంకట రంగారెడ్డి, ఇన్‌స్పెక్టర్ జె. కృష్ణమూర్తి, రామగుండం కమిషనరేట్ సైబర్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్ నాగపూరి శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం



సందర్భంగా గవర్నమెంట్ డిగ్రీ ఌ పీజీ కాలేజీ, సింగరేణి మెడికల్ కాలేజీలో మహిళలు, కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లోని సైబర్ వారియర్స్ కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు. ఆన్లైన్ గేమ్స్, ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్లు, లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్, మల్టీ లెవెల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, ఫెడెక్స్ కొరియర్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఓఎల్ఎక్స్ మోసాలను నమ్మి మోసపోకూడదని సూచించారు. అలాగే సులభంగా డబ్బులు వస్తాయని నమ్మి ఎటువంటి ఆన్లైన్ యాప్స్‌లో డబ్బులు పెట్టుబడి పెట్టకూడదని తెలిపారు. మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్లు లేదా ఇతర మార్గాల ద్వారా వచ్చే అపరిచిత వ్యక్తుల కాల్స్ లేదా సందేశాలను నమ్మి ప్రజలు మోసపోకూడదని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జె. కృష్ణమూర్తి తెలిపారు.



# ఇటీవల అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్స్ పై అవగాహన కార్యక్రమం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఇటీవల అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్స్ పై అవగాహన కార్యక్రమము సోమవారం ఆర్జీ.1 జియం కార్యలయం సమావేశ హాలు లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) హైదరబాద్, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ బిస్వ భూషణ్ ప్రుస్టి , గౌరవ అతిధులుగా అసిస్టెంట్ లేబర్ కమిషనర్(సెంట్రల్) మంచిర్యాల ఎట్ రామగుండం, యం.డి యూసవ్ చౌటుపల్లి, ఏ.ఐ.టి.యు.సి గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరి రంగు శ్రీను, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఆర్జి 1 అధికారుల సంఘం ప్రతినిధి శ్రావణ్ కుమార్, మరియు అర్జీ.1 అన్ని గనుల సంక్షేమాదికారులు వివిధ ఉన్నతాధికారులతో ఉద్యోగులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్(సెంట్రల్) హైదరబాద్ రీజియన్ బిస్వ భూషణ్ ప్రుస్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఉన్న 29 చట్టాలను కొత్తగా నాలుగు లేబర్ కోడ్స్ గా తేది 21. నవంబర్ నుండి మార్చడం జరిగినదని దీని






అమలు పై అవగాహన కార్యక్రమం ద్వారా అందరికీ ఉపయోగకరమైన మార్గదర్శకాలు లభిస్తాయని కార్మికుల సంక్షేమం, హక్కులు, భద్రత, వేతన నిర్మాణం, పారదర్శక ఉద్యోగ వ్యవస్థ కోసం ,కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ కొత్త లేబర్ కోడ్స్ సరిగ్గా అర్థం చేసుకుని అమలు చేయడం అత్యంత అవసరం అని తెలిపారు. అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్(సెంట్రల్) హైదరబాద్ రీజియన్ బిస్వ భూషణ్ ప్రుస్టి కు అధికారులు పుష్పగుచ్ఛము అందజేసి శాలువతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమములో ఎసియంవో డాక్టర్ అంభిక, ఓసి.5 ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. రేమేష్, డిజియం సివిల్ వర ప్రసాద్, డిజియం ఎక్స్ ప్లోరేషన్ రమేష్, పర్సనల్ అధికారులు నాగుల వేణు, ఫిరోజ్ ఖాన్ హనుమంతరావు మరియు సెక్యూరిటి అధికారి వీరారెడ్డి, కాంట్రాక్టర్లు, అన్ని గనుల సంక్షేమాదికారులు ఉన్నతాధికారులు ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ

# యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **సోలార్ ప్యానల్స్ ఏర్పాటు ద్వారా గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా**
- **పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రధాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 09 అక్షరం న్యూస్;
పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయం ప్రాంగణంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రధాన్ని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీ రెడ్కో) ఆధ్వర్యంలో ప్రజలకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై విశిష్ట ప్రచారం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతి విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కార్బన్ ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో ఈ పథకం పై విస్తృత ప్రచారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం 10 మంది లబ్ధిదారులు తమ ఇంటి రూఫ్ పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. మూడు కిలో వాట్ల సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం 78,000 సబ్సిడీ అందిస్తుందని, ప్రతి నెల దాదాపు 2000 రూపాయల వరకు విద్యుత్ బిల్లు ఆదా చేయవచ్చని తెలిపారు. సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి పర్యావరణ హితమని మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని సూచించారు. పీఎం సూర్య పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.జి. ఎన్.పి.డి.సి.ఎల్ ఎస్ఈ వి. గంగాధర్, డీ.ఈ రాజ బ్రహ్మయ్య చారి, రెడ్ కో జిల్లా మేనేజర్ డి. మనోహర్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# గీతాంజలి హై స్కూల్లో కల్చరల్ ఫెస్ట్ .. హాజరైన ఎమ్మెల్యే మేయర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
గీతాంజలి హై స్కూల్ లో సోమవారం సాయంత్రం నిర్వహించిన కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ముందుకు రావాలని సూచించారు. పాఠశాల నిర్వహణకు మరియు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ



కార్యక్రమంలో పాతపెల్లి ఎల్లయ్య స్థానిక నైట్ డివిజన్ కార్పొరేటర్ తాళ్లపల్లి యుగేందర్ డివిజన్ 37





పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, చదువుతో పాటు నగర మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్



డివిజన్ కార్పొరేటర్ వీర్జా ఫజల్ బేగ్ బండారి యాదగిరి గౌడ్ వైస్ ప్రెసిడెంట్ ట్రస్మా సండే సోమ్మారావు ట్రస్మా ప్రెసిడెంట్ కొత్త శ్రీనివాస్ రెడ్డి ట్రస్మా జనరల్ సెక్రటరీ సందు పట్ల తిరుపతిరెడ్డి ట్రస్మా జనరల్ సెక్రటరీ మంజు రెడ్డి ట్రస్మా పెద్దపల్లి జిల్లా ఇంకా పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులను అధిక సంఖ్యలో తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేటర్ కవిత రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు







జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ జ్యోతి నగర్ టౌన్షిప్ లోని జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ మ్యూజిక్ హాల్ లో సోమవారం సాయంత్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. 24వ డివిజన్ కార్పొరేటర్ పనులు కవితా రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం మనల్ని ఠాకూర్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముకలా మహిళలు ఉన్నారని అన్నారు. మహిళలు లేని సమాజాన్ని ఊహించలేమని మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోతున్నారని అన్నారు. అనంతరం పలువురికి సన్మానం చేశారు.

# బిఆర్ఎస్ తో ఎదిగి విమర్శలు చేయడం సిగ్గుచేటు!

- సతీష్‌కుమార్‌ను విమర్శించే అర్హత రవీందర్‌కు లేదు
- మంత్రి మెప్పు కోసం మాజీ ఎమ్మెల్యేపై ఆరోపణలు
- అడ్డగోలు విమర్శలు సహించం : బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య



కరీంనగర్/చిగురుమామిడి/మార్చ్ 09(అక్షరం న్యూస్)

దేవుడిలాంటి నాయకుడైన మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను విమర్శించే స్థాయి మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్‌కు లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య విమర్శించారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్లలో అన్ని రకాలుగా లబ్ధి పొంది, పదవులు అనుభవించిన గీకురు రవీందర్ ఇప్పుడు పార్టీ మారి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం లేదని, రైతులకు సాగునీరు అందడం లేదని, విద్యుత్ కోతలు ఎక్కువగా ఉన్నాయని రైతుల పక్షాన ప్రశ్నించినందుకే కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక సతీష్‌కుమార్‌పై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మెప్పు పొందాలన్న అత్యుత్సాహంతో గీకురు రవీందర్ మాజీ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అండదండలతో రాజకీయంగా ఎదిగిన రవీందర్ ఇప్పుడు అడ్డగోలు విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రవీందర్ గెలుపు కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు ఎంతో కృషి చేశారని, అలాంటి కార్యకర్తలపై ఇష్టానుసారంగా మాట్లాడటం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి హోదా లేకుండా చెల్లని రూపాయిలా తిరుగుతున్నారని విమర్శించారు. మండల ప్రజలు రవీందర్ తీరును గమనిస్తున్నారని, భవిష్యత్ ఎన్నికల్లో ఆయనకు గెలుపే లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ముదిమాణిక్యం సర్పంచ్ బోయిని రమేష్, మాజీ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, మాజీ సర్పంచులు కనుగంటి భూమిరెడ్డి, బోయిని శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమాన్ల సత్యనారాయణ, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు కత్తుల రమేష్ యాదవ్, పిల్లి వేణు, మాజీ కోఆప్షన్ సభ్యుడు మక్బుల్ పాషా, సీనియర్ నాయకులు మహంకాళి కొమరయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సర్వర్ పాషా, దొనపాటి కిష్టరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర ఎన్నారై ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

- విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయండి.
- సిరిసేడు గ్రామ సర్పంచ్ రేణికుంట్ల శ్యామల కుమార్




కరీంనగర్/ఇల్లందకుంట/మార్చి 09/అక్షరం న్యూస్:


మండలంలోని సిరిసేడు గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సంఘమిత్ర ఎన్నారై సారథ్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెనులను సోమవారం రోజున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాజరైన గ్రామ సర్పంచ్ రేణిగుంట్ల శ్యామల కుమార్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించి పాఠశాలకు మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర ఎన్నారై హరిప్రసాద్, మనోహర్, శివశంకర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గొట్టే రాజశేఖర్ పాల్గొన్నారు.

## కంచె చేను మేచిన విధంగా వార్డు ఆర్పి నిర్వాకం


- ఉన్నత అధికారులకు తెలిసే ఇదంతా జరుగుతుందా?




కరీంనగర్/జమ్మికుంట/మార్చి 09/అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు మహిళా సంఘాల ఆర్పీగా వ్యవహరిస్తున్న మహిళ కంచె చేను మేస్తుంది అనే చందంగా దొంగ ఓట్లు ఉంటే తొలగించాల్సిన బి ఎల్ ఓ గా విధులు నిర్వహిస్తున్న సదరు మహిళ ఆమె యొక్క ఓటునే ఒకటే వార్డులో మూడు వేరు వేరు అడ్రస్ లు మార్చి చేర్చడం వెనక ఆంతర్యం ఏంటని పలువులు చర్చించుకుంటున్నారు.




వార్డులో ఎవరైనా నూతనంగా ఓటు హక్కు కావాలన్నా లేదా అకస్మికంగా మరణించిన ఓట్లను ఓటర్ లిస్టులో నమోదు చేయాలన్న తీసేయాలన్నా బిఎల్ఓల పాత్ర కీలకం అలాంటిది వారే బి ఎల్వో గా విధులు నిర్వహిస్తూనే ఇలా ఒకటే వార్డులో రకరకాల ఐడీలతో ఒకటే వార్డులో మూడు చోట్ల ఓటును చేర్చడం వెనక అధికారులను బురిడీ కొట్టించిందా లేక అధికారుల అండదండతోనే ఈ విధంగా జరుగుతుందని వార్డు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఓటుహక్కును అపహస్యం చేసినఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసు కొని ఆర్పి గా మరియు బిఎల్ఓ గా విధుల నుండి తప్పించాలని లేకుంటే ఇలాంటి సంఘటన లు పునరావృత్తం అవుతూ ఉంటాయని పలువురు భావిస్తున్నారు.




## గ్రామ పంచాయితీ వార్డు సభ్యుల రెండో విడత శిక్షణ కార్యక్రమం



కాల్వ శ్రీరాంపూర్ / మార్చి 9 / అక్షరం న్యూస్:

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 12 గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు యొక్క రెండోవ విడుత శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీఓ రామమోహన చారి మాట్లాడుతూ వార్డు సభ్యులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు గ్రామీణ అభివృద్ధి పారదర్శక పరిపాలన పంచాయతీ రాజ్ వ్యవస్థల పై అవగాహన కల్పించడంతో పాటు సంక్షేమ పథకాల అంశాలపై సభ్యులకు శిక్షణలో వివరించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ంబజూస్ శ్రీధర్, రంగు రవి,సీనియర్ సహాయకులు.భాగ్యలక్ష్మి జూనియర్ అసిస్టెంట్ ట్రైనర్ సందీప్.వెంకటేష్ పాల్గొన్నారు

## మహిళలు ఆర్థికంగా ఎదగ టానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 09:

మహిళలను ఆర్థికంగా మరింత శక్తిమంతులను చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండలంలోని దాసన్నగూడెం. ఎల్లారెడ్డిగూడెం, రఘునాథపల్లిలో నిర్మించే మహిళా భవనాలకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు సోమవారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్లు లోక్కుంట్ల క్రాంతికుమార్, గడ్డం జోజి, బొల్లం ఉమారాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి. బాషుమియా, కడారి రవి. మడికంటి మధు. లొక్కుంట్ల వాసు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా వాకింగ్ చేయాలి

- జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్
- 2కె రన్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్




కరీంనగర్/జమ్మికుంట/మార్చి 09/అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ 2కె రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వాకింగ్ చాలా ముఖ్యమని, వాకింగ్ చేయడం వల్ల ప్రజలు మానసిక, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వాకర్స్ అసోసియేషన్ నాయకులకు, పలువురు వాకర్స్ కు, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్స్ ఒగ్గు రమేష్, మాచర్ల రాజు, మాజీ కౌన్సిలర్ దిడ్డి రామ్మోహన్, ఏఈ వికాస్, టిపిఎస్ రాజ్ కుమార్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ లతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలోనే సర్పంచ్‌కు ప్రోటోకాల్ ఉల్లంఘన!

- గ్రామ తొలి పౌరురాలిని పక్కన పెట్టిన సభ?




కరీంనగర్/చిగురు మామిడి/మార్చ్ 09 (అక్షరం న్యూస్)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా మహిళలు ఘనంగా జరుపుకున్న 24 గంటలు గడవకముందే ఓ మహిళా సర్పంచ్‌కు అవమానం జరిగిన ఘటన చోటుచేసుకుంది. మండల కేంద్రంలో మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన 'ప్రజాపాలన -- 99 రోజుల కార్యక్రమం'లో ఈ ఘటన జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి, జిల్లా కలెక్టర్ చిత్ర మిత్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,రెవెన్యూ , డిపిఓ జగదీశ్వర్,డివిజనల్ అధికారి మహేశ్వర్, ఇతర శాఖల అధికారులు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తదితరులు వేదికపై ఆసీనులయ్యారు. అయితే ఈ సభకు అధ్యక్షత వహించాల్సిన గ్రామం మొదటి పౌరురాలు అయిన గ్రామ సర్పంచ్ ఆకవరం భవానిని వేదికపైకి ఆహ్వానించలేదు. కార్యక్రమం పూర్తయ్యే వరకు కూడా ఆమెను పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రోటోకాల్ ప్రకారం సర్పంచ్‌కు వేదికపై స్థానం కల్పించాల్సి ఉండగా అది పాటించకపోవడంపై చర్చనీయాంశమైంది. ఈ ఘటనతో మహిళా సర్పంచ్ భవాని తీవ్ర మనోవేదనకు లోనయ్యారు. అధికారుల నిర్లక్ష్యమే కారణమా? లేక నిర్వహణలో లోపమా? అనే అంశంపై స్థానికంగా చర్చ సాగుతోంది.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ షేక్ సలాం

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 9/అక్ష రంన్యూస్:

ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాల జూని యర్ కళాశాలపరీక్షకేంద్రాలను సోమవారం ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ షేక్ సలాం తనిఖీ చేసిసంతృపి వ్యక్తంచేశారు సిట్టింగ్ స్క్వాడ్ శ్రీధర్ కూడా విద్యార్థులను క్షుణ్ణం గా తనిఖీచేసారుజూనియర్ కళాశాలలో సోమవారంజరిగినఇంటర్ ప్రథమ సంవత్స ర ఫిజిక్స్ఎకనామిక్స్ పరీక్షకు250మంది వి ద్యార్థులకు గాను 247 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ముగ్గురు విద్యా ర్థులు గైర్హాజరయ్యారని మోడల్ కళాశాల లో225 మంది విద్యార్థులుపరీక్షరాయాల్సి ఉండగా 214 మంది పరీక్షకు హాజరయ్యా రని11 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని ప్రిన్సిపల్ గాంధీ చీఫ్ సూపరింటెం డెంట్ రాజశేఖర్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ప ద్మ తెలిపారు

## రచ్చబండపై కూర్చొని గ్రామస్తులతో ముచ్చటించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 09:

లింగాల ఘనపూర్ మండలం గుమ్మడివెల్లి గ్రామంలో రచ్చబండపై కూర్చొని గ్రామస్తులు, రైతులతో సరదాగా ముచ్చటించారు. గ్రామ సమస్యలపై, రైతులకు సాగు నీరు అందుతుందా అనే విషయాలపై చర్చించారు. రైతులు సాగు నీరు అందడం లేదని 20లు ఉప కాలువ అయిన 7గా కాలువ పూడిక తీస్తే పంటలకు నీరు అందడంతో పాటు చెరువు లోకి కూడా నీరు చేరుతుందని ఎమ్మెల్యే కు తెలిపారు. ఈ విషయం పై వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే కాలువ ను పరిశీలించి గుమ్మడివెల్లి చెరువులోకి నీరు చేరే విధంగా చర్యలు తీసుకువాలని ఆదేశించారు. వారం రోజుల్లో గుమ్మడివెల్లికి నీరు చేరే విధంగా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, నాయకులు, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లింగాల జగదీశ్వర్ రెడ్డి తండ్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 09 :

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్వర్ రెడ్డి తండ్రి లింగాల నరసింహ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు కోళ్లరవి గౌడ్ పలువురు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారమే ధ్యేయం..

- నవాబుపేట గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి..
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- నవాబుపేటలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ప్రారంభం..
- రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ప్రారంభించిన మంత్రి..

కరీంనగర్ చిగురుమామిడి మార్చి 09 ( అక్షరం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నవాబుపేట గ్రామం రోల్ మోడల్ గా నిలవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు గ్రామంలో సమస్యల పరిష్కారానికి గ్రామస్తులంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. సోమవారం చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామస్తులంతా ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. పాఠశాలలో హాజరు శాతం పెంచాలని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. గ్రామస్తులు అనవసరంగా డబ్బులు ఖర్చు చేసుకోవద్దని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి 20 లక్షలు మంజూరు చేశామని పేర్కొన్నారు. నవాబుపేట గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడతామనీ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో గ్రామస్తులంతా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. తద్వారా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. రైతులందరూ తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ సంబంధిత అధికారులు పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలనీ, రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని స్పెషల్ డ్రైవ్ తీసుకొని విజయవంతంగా పూర్తి చేయాలనీ, తద్వారా పశువుల్లో వచ్చే వ్యాధుల నియంత్రణకు పాటుపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.





అనంతరం నవాబ్ పేట గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చేపట్టిన రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా పశు వైద్య ఉపకేంద్రం నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిపిఓ జగదీశ్వర్, డిఆర్డి ఓ శ్రీధర్, ఆర్డిఓ మహేశ్వర్ హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి స్థానిక తహసిల్దారు రమేష్, గ్రామ సర్పంచ్ గూళ్ల రజిత రాజు, పలువురు అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రోల్ మోడల్‌గా నిలవాలి..

- ఇందిరమ్మ ఇళ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి
- ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండలాల స్థాయి సమావేశాల్లో మంత్రి అధికారులకు ఆదేశాలు..
- ప్రగతి ప్రణాళికను సమిష్టి కృషితో విజయవంతం చేస్తాం
- గ్రామాల్లో సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి..
- కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా






కరీంనగర్ /చిగురు మామిడి 09(అక్షరం న్యూస్)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలులో చిగురుమామిడి మండలాన్ని నంబర్ వన్‌గా నిలపాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోజరిగిన సన్నాహక సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో జిల్లా మండల స్థాయి అధికారులు ఆయా మండలాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గొప్ప కార్యక్రమం అని దీంతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు మండల జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వేవంతంగా పనులు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. గ్రామాల్లో పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపని గ్రామాల్లో ఎంత పెద్ద పనైనా చేసి పెడతానని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి వ్యక్తికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాలు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని పేర్కొన్నారు. గ్రామాల్లో విద్య వైద్యము ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తోపాటు తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలనీ ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. చిగురుమామిడి లో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ అధికారుల మందిరము సమిష్టిగా కృషి చేసి కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులు తాగునీటి సమస్య రాకుండా మిషన్ మోడ్ పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని నిధులు నిధుల వినియోగంపై పకడ్బందీ ప్రణాళిక అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల్ని కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. 99 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గ్రామాలను సమూలంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో పల్లెలను ప్రగతి పథంలో పయనించేలా చూస్తామన్నారు. ఆయా మండలాలకు సంబంధించి అధికారులు వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోస్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఆర్డీవో కే మహేశ్వర్ డిపిఓ జగదీశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ జిల్లా వైద్యాధికారి వెంకట రమణ సంక్షేమ అధికారి సరస్వతి హౌసింగ్ పిడి శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్లు, వివిధ శాఖల జిల్లా మండల స్థాయి అధికారులు సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో అన్న వితరణ




జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మర్చి 09:

లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన చెరుకు రేణుక నరసింహులు గౌడ్ కుమార్తె కీర్తిశేషులు చెరుకు అకిరా నందిని పుట్టినరోజు పురస్కరించుకొని సోమవారం జనగామ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి అన్న ప్రసాద వితరణ చేసి వారి కుమార్తెని స్మరించుకుంటూ మానవత్వాన్ని చాటుకున్నారుఈ సందర్భంగా లైన్స్ క్లబ్ రఘునాథ్ పల్లి స్టేషన్ అధ్యక్షులు తాటి రవి కుమార్ మాట్లాడుతూఅన్న ప్రసాద వితరణ నిరుపేదలకు కీర్తిశేషులు చెరుకు అకిరా నందిని తల్లిదండ్రులు చెరుకు రేణుక నరసింహులు గౌడ్ కుటుంబనికి రఘునాథపల్లి లైన్స్ క్లబ్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నానుడికి ప్రత్యేకంగా లైన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ కడారి శ్రీనివాస్, ట్రెజరర్ ఎండి రహీం, మాజీ అధ్యక్షులు కందుల అనిల్ కుమార్, మంచోజు లక్ష్మణ్, శంకర్ రెడ్డి, క్లబ్ సభ్యులు ప్రదీప్ కుమార్, మహేందర్ రెడ్డి, మీనేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమిర వాసికి అరుదైన గౌరవం ప్రొఫెసర్‌గా నియామకం

ఓదెల/ పెద్దపల్లి మార్చి 09(అక్షరం న్యూస్)

ఓదెల మండలం లోని పెద్దకొమిర గ్రామానికి చెందిన డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డికి ప్రొఫెసర్‌గా పదోన్నతిఅసోసియేట్ ప్రొఫెసర్ డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డికి ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలోని కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీమతి ఎ. దేవసేన ఉత్తర్వులు జారీ చేసారు. కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సెలెక్షన్ కమిటీ సిఫారసుల ఆధారంగా ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజురాబాదు తెలుగు విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి బోధన, పరిశోధన, సాహిత్య రంగాల్లో విశేష సేవలందిస్తున్నారు. పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించడం, పుస్తక రచనలు చేయడం, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించడం వంటి అనేక విద్యా, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. సామాన్య వ్యవసాయ కుటుంబం నుండి అంచెలంచెలుగా ఎదిగి కొమిరె గ్రామం నుండి ప్రొఫెసర్ స్థాయికి చేరిన మొట్టమొదటి వ్యక్తి డా. మల్లారెడ్డి కావడం విశేషం. డా. మల్లారెడ్డికి ప్రొఫెసర్ హోదా లభించడం పట్ల ఓదెల మండల నాయకులు ప్రజలు అధికారులు మరియు ఇతర గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ప్రమాద బీమా చెక్కును అందజేసిన మంత్రి పొన్నం




కరీంనగర్ /చిగురుమామిడి/మార్చ్ 9 (అక్షరం న్యూస్)

హుస్నాబాద్ మండలంలోని కుచనపల్లి గ్రామానికి చెందిన మాతూరి రవి ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందగా, రవికి గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యందు ఖాతా ఉండగా బ్యాంకు ద్వారా ఉన్న ప్రమాద బీమా పథకం కింద ఆయన మృతుడి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, వేణు, శశి కుమార్ పాల్గొన్నారు.

## సేంద్రియ సాగుతో అధిక లాభాలు

- **సహాయ వ్యవసాయ సంచాలకురాలు: సుధా మాధురి**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 9/అక్షరంన్యూస్:

సేంద్రియ సాగుతో రైతులకు అధికలాభాలు ఉంటాయనిఎరువుల వాడ కాన్ని తగ్గించి రైతులు సేంద్రియ పద్ధతిలోనే పంటలను పండించాలని వ్యవసాయ సహా య సంచాలకురాలు సుధామాధురి అన్నా రు సోమవారం ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని మీసాన్ పల్లి రైతు వేదికలో మండలా నికి చెందిన రైతులతో సమావేశాన్ని ఏర్పా టు చేశారు ఈ సందర్భంగా ఆత్మవారి సౌజ న్యంతో నానో యూరియా వాడకం పై రైతు లకుఅవగాహనకల్పించారుఅనంతరం ఆ మె మాట్లాడుతూరైతులునానో యూరియా ను ఆకుల పైన పిచికారి చేయాలని రసా యన ఎరువుల వాడకాన్ని తగ్గించి రైతులు సేంద్రియ పద్ధతిలో పంటలు పండించాలని సూచించారుఈ కార్యక్రమంల మండల వ్య వసాయ అధికారి ఆచరిత ఏఈఓలు ము ఖిద్ రాజ గౌడ్ రవీందర్ సతీష్ ఇఫ్కో కం పెనీప్రతినిధి విష్ణువర్ధన్ ఆత్మకమిటీ డైరెక్ట ర్లు బాబుభూమయ్యమైపాల్ తదితరులు రైతులు పాల్గొన్నారు

## 99 రోజుల కార్యచరణ ప్రణాళికను విజయవంతం చేద్దాం

- **మున్సిపల్ వైస్ చైర్ పర్సన్: మత్తమాల భాగ్యవతి**




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 9/అక్షరం న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల కార్యచ రణ- ప్రణాళిక కార్యక్రమాన్ని ఎల్లారెడ్డి ము న్సిపల్ పరిధిలో విజయవంతం చేద్దామని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మత్తమాల భా గ్యవతి పిలుపునిచ్చారుసోమవారం ఎల్లా రెడ్డి పట్టణ కేంద్రంలో 99 రోజుల కార్యచ రణ ప్రణాళికలో భాగంగా అంబేద్కర్ చౌ రస్తా నుంచి బస్టాండ్ మీదుగా గాంధీ చౌక్ వరకు 5కే రన్ నిర్వహించారు ఈ కార్యక్ర మానికి మునిసిపల్ కమిషనర్ మహేష్ కు మార్ తహసిల్దార్ ప్రేమ్ కుమార్ తో కలిసి ఆమెజెండా ఊవి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంతప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ పరిధిలో సమర్థవంతంగా నిర్వ హించాలని కోరారు మున్సిపల్ అడ్మినిస్ట్రే షన్ పట్టణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ని ర్వహించేఈకార్యక్రమంలో మున్సిపల్ పరి ధిలోని అన్ని వార్డుల్లో పర్యావరణ పరిశు భ్రతతో పాటు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల ని సూచించారుఈ కార్యక్రమంలో మున్సిప ల్ కౌన్సిలర్లు కమిషనర్ మహేష్ కుమార్ తహసీల్దార్ ప్రేమ్ కుమార్ సీఐరాజిరెడ్డి ఎం ఈఓ రాజులు తదితరులు పాల్గొన్నారు

## డయాబెటిస్ ఉన్నవారు ఇన్సులిన్ సరిగ్గా పనిచేయాలంటే.. రోజూ ఎన్ని గంటల పాటు నిద్రించాలంటే..?

నిద్ర మొత్తం ఆరోగ్యంపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తుంది. తగినంత నిద్రపోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. కానీ తక్కువగా నిద్రపోవడం వల్ల, నిద్రలేమి కారణంగా అధిక రక్తపోటు, డయాబెటిస్, గుండె జబ్బుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కనుక రోజూ 7 నుండి 9 గంటల పాటు తప్పకుండా నిద్రపోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే తాజా అధ్యయనాలు రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడడానికి, ఇన్సులిన్ నిరోధకత తగ్గడానికి రోజూ 7 గంటల 18 నిమిషాల నిద్రపోవడం చాలా ఉత్తమనని తెలియజేస్తున్నాయి. ఈ అధ్యయనం BMJ Open Diabetes Research and ఝతీవ అనే జర్నల్ లో ప్రచురించబడింది. శరీరం ఇన్సులిన్ ను ఉపయోగించకపోవడం లేదా ప్యాంక్రియాస్ తగినంత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేయకపోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో లేకపోవడం వల్ల చూపు కోల్పోవడం, మూత్రపిండాలు వైఫ్యలం చెందడం, గుండెపోటు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

### ఇన్సులిన్ రెసిస్టెన్స్ ప్రమాదం ఈ సమయం వద్ద తక్కువ..

రోజురోజుకూ డయాబెటిస్ తో బాధపడే వారి సంఖ్య కూడా పెరుగుతుందని చెప్పవచ్చు. అలాగే ఈ అధ్యయనంలో 20 నుండి 80 సంవత్సరాల మధ్య గల వ్యక్తులపై ఇన్సులిన్ సెన్సిటివిటీని అంచనా వేయడానికి వ+ఙ= అనే ప్రమాణాన్ని ఉపయోగించారు. వ+ఙ= ఎక్కువగా ఉంటే ఇన్సులిన్ రెసిస్టెన్స్ ప్రమాదం తక్కువగా ఉంటుంది. ఈ పరిశోధనల్లో నిద్ర సమయం, ఇన్సులిన్ సెన్సిటివిటీ మధ్య ప్రత్యేక సంబంధం ఉందని తేలింది. సరిగ్గా 7 గంటల 18 నిమిషాల నిద్ర దగ్గర వ+ఙ= అత్యధికంగా ఉందని, అంటే ఈ సమయం ఇన్సులిన్ రెసిస్టెన్స్ తగ్గడానికి ఉత్తమంగా పని చేస్తుందని నిపుణులు పరిశోధనల ద్వారా వెల్లడించారు. వారం మధ్యలో తక్కువగా నిద్రపోయి వీకెండ్ లో 1 నుండి 2 గంటలు ఎక్కువగా నిద్రపోతే కొంత ప్రయోజనం ఉంటుంది.

## మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే ఏ వయస్సులో ఎలాంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలి..?



మహిళలు ఆరోగ్యంగా ఉండడమంటే కేవలం వ్యాధులు లేకుండా ఉండడమే కాదు. ముందుగానే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించడం కూడా ఇందులో భాగమే. ప్రస్తుతం శరీర ఆరోగ్యాన్ని చూసే విధానం కూడా మారిందని చెప్పవచ్చు. కండరాల బలం, మెటబాలిజం, అలాగే ఏఐ సహాయంతో జరిగే పరీక్షలు వంటి విషయాలు ఎక్కువ ప్రాధాన్యం పొందుతున్నాయని చెప్పవచ్చు. యుక్త వయసులో ఉన్నా, వయసు పెరిగే దశలో ఉన్నా లేదా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని చూస్తున్నా రెగ్యులర్ హెల్త్ చెకప్స్ చేయించుకుంటూ ఉండాలి. జర్నల్ ఆఫ్ ఉమెన్స్ హెల్త్ కేర్ లో ప్రచురరితమైన ఒక అధ్యయనం ప్రకారం ముందస్తు ఆరోగ్య పరీక్షలు మహిళలకు శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని నియంత్రించడంలో సహాయపడతాయని సమయానికి సమస్యలను గుర్తించడం వల్ల వ్యాధులు తీవ్ర మవ్వకుండా అడ్డుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

### ప్రతి 3 ఏళ్లకు ఒకసారి పాప్ సెమర్ పరీక్ష..

అలాగే బిఎమ్‌సి హెల్త్ లో వచ్చిన పరిశోధనల ప్రకారం మహిళల ఆరోగ్య పరీక్షలు వయస్సు దశల ప్రకారం ఉండాలని సూచిస్తున్నాయి. యవ్వనం, ప్రసవ వయస్సు, మెనోపాజ్, మెనోపాజ్ తర్వాత ఇలా ప్రతి దశలో వచ్చే ఆరోగ్య ప్రమాదాలు భిన్నంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అలాగే 20 ఏళ్ల వయసులో మహిళలు చేయించుకోవాల్సిన ముఖ్యమైన పరీక్షల గురించి కూడా వారు తెలియజేస్తున్నారు. 21 ఏళ్ల వయసు నుండి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పాప్ సెమర్ పరీక్ష చేయించుకోవాలి. హెచ్‌పీవీ వ్యాక్సిన్ 45 సంవత్సరాల వరకు ఇప్పుడు అందుబాటులో ఉంది. కాబట్టి ఈ దశలో వ్యాక్సిన్ తీసుకోవడం చాలా మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

### క్లినికల్ చెకప్ కూడా అవసరం..

వివాహం తరువాత సంబంధాలు ప్రారంభమవుతాయి. ఈ వయసులో ఛ్లామిడియా, సిఫిలిస్ వంటి లైంగిక వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవడం కూడా చాలా అవసరం. ఇది భవిష్యత్తులో సంతానోత్పత్తి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అలాగే సీబీపీ వంటి రక్తపరీక్షలతో పాటు విటమిన్ బి12, విటమిన్ డి వంటి రక్తపరీక్షలు కూడా చేయించుకోవాలి. అలాగే మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా చాలా అవసరం. ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు ఉన్నాయా లేదా అని తెలుసుకోవడానికి క్లినికల్ చెకప్ చేయించుకోవడం మంచిది. 20 సంవత్సరాల వయసు నుండి ప్రతి సంవత్సరం ఒకసారి బ్రెస్ట్ పరీక్ష చేయించుకోవడం మంచిది. ఈ పరీక్షలు బ్రెస్ట్ టిష్యూ సాధారణంగా ఎలా ఉంటుందో అర్థం చేసుకోవడానికి సహాయపడతాయి. మహిళలు ఈ విధమైన పరీక్షలు చేయించుకోవడం వల్ల అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉండవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

## రోజూ గుప్పెడు పిస్తా పప్పును స్నాక్స్‌గా తింటే ఎన్నో ఉపయోగాలు



చాలా మంది ఇష్టంగా తినే ఆరోగ్యకరమైన గింజల్లో పిస్తా పప్పు ఒకటి. వీటిలో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి ముఖ్యమైన పోషకాలు అనేకం ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, ఎక్కువ సమయం ఆకలి కాకుండా చేయడంలో పిస్తా పప్పు ఎంతో సహాయపడుతుంది. రాత్రి సమయంలో స్నాక్స్ గా తినడానికి పిస్తా పప్పు చాలా చక్కగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

పిస్తా పప్పు తృప్తి కలిగించే ఆహారమని వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని అయితే వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది కనుక వీటిని మితంగా తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తున్నారు. అలాగే పిస్తా పప్పును తీసుకోవడం వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### గుండె ఆరోగ్యానికి..

పిస్తా మొక్క ఆధారిత ప్రోటీన్ కు మంచి మూలం. సుమారు 28 గ్రాముల పిస్తా పప్పులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. శాకాహారులకు పిస్తా ప్రోటీన్ కు మంచి మూలమని చెప్పవచ్చు. అలాగే వీటిలో శరీరానికి అవసరమయ్యే తొమ్మిది రకాల ఆమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. వీటిలో మెగ్నీషియం కూడా మంచి పరిమాణంలో ఉంటుంది. గుండె స్పందనను నియంత్రించడంలో, కండరాలకు విశ్రాంతి ఇవ్వడంలో, నరాల పనితీరును మెరుగుపరచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. అలాగే నిద్రించే ముందు వీటిని తీసుకోవడం వల్ల వీటిలో ఉండే మెగ్నీషియం కారణంగా మంచి నిద్రను సొంతం చేసుకోవచ్చు. అదే విధంగా పిస్తాను తీసుకోవడం వల్ల కండరాల నొప్పులు కూడా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. పిస్తాలను స్కిన్నీ నట్స్ అని కూడా పిలుస్తారు. ఎందుకనగా ఇతర గింజలతో పోలిస్తే వీటిలో తక్కువ క్యాలరీలు ఉంటాయి. వాల్‌నట్స్, మకాడామియా వంటి నట్స్ తో పోలిస్తే అదే క్యాలరీలతో వీటిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవచ్చు.

### బరువు తగ్గేందుకు..

పిస్తాలో ఉండే ఫైబర్ వల్ల ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. దీంతో బరువు కూడా తగ్గవచ్చు. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో కూడా ఇవి సహాయపడతాయి. పిస్తాలో ల్యూటిన్, జియాక్సాంతిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వయసు పెరగడం వల్ల వచ్చే కంటి సమస్యల నుండి రక్షించడంలో దోహదపడతాయి. పిస్తాను తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరిగి రక్తహీనత తగ్గుతుంది. వీటిలో జింక్, విటమిన్ ఇ వంటి పోషకాలు ఉంటాయి. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇవి సహాయపడతాయి. చర్మ సంరక్షణలో కూడా పిస్తా దోహదపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి.

### ఎంత మోతాదులో తినాలంటే..

ఇలా అనేక రకాలుగా పిస్తా పప్పు ఆరోగ్యానికి మేలు చేస్తుందని, రాత్రి సమయంలో స్నాక్స్ గా తినడానికి ఇవి ఎంతో చక్కగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు. అయితే వీటిని రోజుకు 10 నుండి 12 పప్పుల మోతాదులో మాత్రమే తీసుకోవాలి. వీటిని అతిగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఉప్పు లేని పిస్తా పప్పులను తీసుకోవడం మంచిది. ఉప్పు ఉన్న పిస్తా పప్పు రక్తపోటు ఉన్న వారికి అంత మంచిది కాదు. అలాగే వీటిలో ఆక్సలైట్స్ ఉంటాయి కనుక మూత్రపిండాల్లో రాళ్లు ఉన్న వారు వీటిని మితంగా తీసుకోవడం మంచిది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609